Reg. No. 1118. 31347 విడివత్రిక రెండు అణాలు.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD.

Vol. 30. Andhra Patrika Madras, Wednesday, 23-6-43 No. 70

ఫ్రాన్సు నాయకుల విభేదాల పరిష్కారము

అమెరికా ఇంగ్లాండుల జోక్యం ఫలితం

ఆల్జియర్సు, జూను 22:—

జీరోగారి ఫ్రెంచి పక్షమునకును డీగాల్ గారి ఫ్రెంచి పక్షమునకును మధ్య కలతలు తీరి ఐకమత్యము కుదిరినదని చెప్పవచ్చును. జర్మనీ ఇటలీలకో పోరుటకు బద్ధకంకణమైన ఈ రెండు ఫ్రెంచి పక్షముల కలయిక ఈ సమయమున ఎంతయో ముఖ్యమనుటచేత బ్రిటను అమెరికా సంయుక్త రాష్ట్రములు తగాదా పరిష్కరించుటకై జోక్యము కలిగించుకొనెను. తత్ఫలితంగానే జీరోడీగాలు లమధ్య ఒప్పందికి కుదిరినట్లు తెలియుచున్నది. బ్రిటను అమెరికాలు మూడు నాలుగురోజులక్రిందటపంపినసూచనలు ఉభయ ఫ్రెంచిపక్షముల ప్రతినిధులుగల ఫ్రెంచి పాలకవర్గమును ఫ్రెంచి దాస్యవిమోచన సంఘములో నిన్న చర్చకువచ్చి ఒప్పందికి రూపంగా ఆమోదింపబడినవి. ఫ్రెంచి సైనికాధికారపదవిలో మార్పు ఉండరాదని బ్రిటను అమెరికాలు సూచించెను. సైనికాధిపత్యము జీరోగారి చేతినుంచి డీగాలుగారిచేతికి మారుటకు అసమ్మతి తెలియజేసెను. ఇట్టిమార్పు మనస్పర్ధలకు అంతఃకలహములకును కారణమనని హెచ్చరించెను. బ్రిటిషు అమెరికను సేనలతో కలసి యుద్ధముసాగించవలసిన సమయమున ఫ్రెంచిసైన్యములలో కలహములు లేకుండ ఇప్పుడు స్థితిగతులు బాగుపడినవి.

ఒప్పందికి స్వరూపము

ఒప్పందికిస్వరూప మింకను బహిర్గతము కాలేదు. జీరోగారు తమక్రింద ఇంతవరకు పనిచేసిన ఫ్రెంచిబలములకు సర్వసేనానిగా నుందురు. డీగాల్ గారును ఆవిధముగానే తమ క్రిందనున్న ఫ్రెంచిబలములకు అధికారిగా నుందురు. ఇది తాత్కాలికపు ఏర్పాటు మాత్రమే. ఉభయ పక్షముల సేనల ఏకీకరణమునకు చర్యలైకొనబడును. డీగాల్ గారు తమ క్రింద సేనానిని నాకాదళాధిపతిని విమానదళాధిపతిని నియమింతురు. జీరోగారును తమ బలములకు అదే విధముగా అధిపతులను నియమింతురు. ఉభయులచే సమాన సంఖ్యగా నిధిమిశులను ఈ అధిపతులు కలసి సమష్టిసంఘముగా ఏర్పడి ఉభయుల బలములను ఒకేబలముగా మారుటకు అనుసరించవలసిన కార్యక్రమమును నిరూపించి అమలు జరుపగలరు.

జీరో డీగాలుల కరస్పర్శము

నిన్న సాయంత్రము జరిగిన ఫ్రెంచి దాస్యవిమోచన సంఘసభలో ఈ విధముగా ఒప్పందికి నిర్ణయమైనది. జీరోడీగాల్ గార్లు పరస్పరము కరస్పర్శము గావించుకొని సంతోషము వెలిబుచ్చిరి. ఇరువురికిని వివాదము తీరినదని ఫ్రెంచిదాస్యవిమోచనసంఘసభ్యుడు చెప్పెను.

ఫ్రెంచి ప్రకటన

ఫ్రెంచి ప్రకటన ఇట్లున్నది:—

"ఉత్తరాఫ్రికాలో పశ్చిమాఫ్రికాలో ఫ్రెంచిబలములకు జీరోగారును, ఇతర ప్రదేశము లలో ఫ్రెంచిబలములకు డీగాల్ గారును సర్వసేనానులుగా నియమితులైరి. జీరో డీగాల్ గార్లు ఆల్జోన్సీ జ్యాక్ గారిని డిలాస్క్రీటు గారిని తమక్రింద ధూనేనలకు అధిపతులుగా నియమించుకొనిరి. తమ క్రింద నాకాదళముల కధిపతులుగా జేజెనో మొలినాన్స్ గార్లును, విమానదళాధిపతులుగా డాకౌక్ గారును మరిమొకరును అధికారము స్వీకరించుచున్నారు. డీగాల్ జీరోగార్లను ఈ ఆర్గురు అధిపతులును సమష్టిపైకిసంఘముగా ఏర్పడి ఉభయబలములను ఏకము చేయు కార్యమును నిర్వహింతురు."

ఒడంబడికలో క్రొత్త సిద్ధాంతం - ఇరువురు సర్వసేనానులు

అల్జియర్సు, జూన్ 23:—

మిత్రమండలి పక్షమునున్న ఫ్రెంచి సేనల కన్నిటిపైన అధికార మొక్కటికి ఒప్పజెప్పుటవల్ల అంగీకారము కుదురునని తెలియుటచేత, ఎవరి బలములపై వారి కధికార మున్నదనట్లు నిశ్చయమైనది. జీరో, డీగాల్ గా ర్లిరువురును సర్వసేనానులుగా నుండునప్పటికి ఉభయులబలం లొక్కటిగా వచ్చుటకు తగిన ఏర్పాట్లు గావింపబడినవని రాయిటరు ప్రత్యేక విలేఖరి వివరించుచున్నాడు.

ఒడంబడిక ఫ్రెంచి దాస్యవిమోచక సంఘసభ్యు లందరిచేతను ఏకగ్రీవముగా ఆమోదింపబడెను.

రష్యాలో ఇంకను పెద్దయుద్ధము లేదు

విమానదాడులు మాత్రము సాగుచున్నవి

మాస్కో, జూన్ 22:—

"కడచిన రెండు సంవత్సరములలోను చేపట్టిన కాలములలో ఈపాటికి యుద్ధము భయంకరముగా ప్రజ్వరిల్లెను, ఈతేప ఇంకను అట్లు జరుగలేదు" అని రాయిటరు ప్రత్యేక విలేఖరి రష్యాలో నెలకొన్న ప్రశాంతినిగురించి వ్రాయుచున్నాడు.

నిన్న రాత్రిపూట యూక్రేనులో డానెట్టునదిని దాటుటకు కొంతమంది జర్మను సైనికులను రష్యనుసైనికులును ప్రయత్నించిరి. జర్మనుసైనికులు హతులైరి. కేలమీద పోరాటములో ఇంతకన్న ఏమియు ఎక్కువ జరుగలేదు. మాస్కోరంగ దక్షిణ భాగమున సెవెస్కు మెట్సెన్సుకు లవద్ద ఫిరంగులు మ్రోగెను. జర్మనురక్షణలు కొన్ని కూలినవి.

విమానదాడులు

తెలిన్గ్రాడు సమీపమున ఒకస్థలము పైకి వచ్చిన జర్మనువిమానములు 17 నేల గూలినవి. సోవియటు విమానముల భయంకరమును దాడులవల్ల రష్యాలోని జర్మను విమానాశ్రయములలో అనేకము జ్వాలాధీలమయ్యెను.

భారత భవిష్యత్తుపట్ల పూర్తి విశ్వాసము

ప్రజాశయాలయెడల సంపూర్ణ సానుభూతి

పత్రికా ప్రతినిధులసభలో వావెలు ప్రకటన

సైనిక పరిపాలన మేర్పరచు ఉద్దేశం లేదను సూచన

లండను, జూను 22:—

నూతన రాజప్రతినిధిగా నియమింపబడిన ఫీల్డు మార్షలు సర్ ఆర్చిబాల్డు వావెలు నేడు ఇండియా కార్యాలయములో బ్రిటను, సామ్రాజ్య పత్రికారయితల సభలో ప్రసంగించుచు భారతదేశము విషయమై ఒక ప్రకటన గావించెను.

సమావేశప్రారంభమున ఇండియామంత్రి ఎమెరీగారు యిట్లు చెప్పిరి:—

వావెలుగారి నియామక సందర్భమున ఊహాపోహలు, ఉపన్యాసము ప్రదర్శింపబడెను. ఈ నియామకము సర్వత్ర సంతృప్తి కలిగించినదనుట నిస్సంశయము. ఉత్తమోత్తముని భారతరాజప్రతినిధిగా నియమింపవలెనని చర్చించుగారును, ఆతని సహచరులును అత్యంతము వాంఛించుచుండిరి. భారతదేశ సైనికసమస్యలను మాత్రమే గాక, శాంతి, సివిల్ పరిపాలనమునకు సంబంధించిన సమస్యలన్నిటిని బాగుగా నవగాహనము చేసికొని, ఘోరసంగ్రామమునందు తనుల్కొనియున్న దేశమును నడుపగల మహాశయుని రాజప్రతినిధిగా సమకూర్చుటకుప్రధాని వేగిరపడుచుండెను. భారతీయుల మనస్సులింకను రాజకీయ సమస్యలలో నిమగ్నమైయున్నవి. కాలము గడిచినకొలది ఈ సమస్యలను పరిష్కరించు కార్యము మరింత ప్రాధాన్యము వహించును. ఈ సమస్యలను పరిష్కరించు విషయమున వావెలుగారికి సానుభూతి మెండుగాకలదు.

పూర్వులు వావెలు ప్రకటన

సివిలియన్ దుస్తులు ధరించి యుండిన ఫీల్డు మార్షల్ వావెలుగారిట్లుచెప్పిరి:—

కార్యపద్ధతులను గూర్చియు మందు స్థానములను గూర్చియు వివరముగా నేను ప్రసంగింపను. భారత దేశమునకు నేను సన్నిహితుడను. భారత రాజకీయాశయముల నాకు సంపూర్ణమగు సానుభూతియెడల విశ్వాసముకలదు. భారతదేశ భవిష్యత్తునందు నాకు అచంచల విశ్వాసముకలదు. యౌవనమునుగా నున్నప్పుడు 5 సంవత్సరములు నేను భారతదేశములో సైనికాధికారిగా పనిచేసితిని. 2 సంవత్సరములు సర్వసేనాధిపతిగా నుంటిని. భారతదేశమున కింకను సేవచేసి, ఈ బుణమును తీర్చుకొనుటకు సర్వప్రయత్నములుగావించెదను.

విజయసాధన

యుద్ధములో విజయముకలిగినప్పుడే భారతదేశము రాజకీయముగా నభివృద్ధియగు అవకాశముండును, జపానుభయము పూర్తిగా తొలగినగాని భారతదేశముయొక్క ఆశయములు సంపూర్ణముగా నెరవేరవు.

సైనికపాలన మేర్పరచు ఉద్దేశంలేదు

తూర్పున మిత్రమండలివారి యుద్ధకార్యములకును సరఫరాలకును భారతదేశము మూలస్థానమై యున్నది. భారతదేశ మీ కార్యములకు సంపూర్ణముగా శీఘ్రముగా తోడ్పడవలెనను. ఎంత శీఘ్రముగా భారతదేశమునకు యుద్ధభయము తొలగునో అంత శీఘ్రముగా భారతదేశమునకు సంపూర్ణ స్వాతంత్ర్యము లభించును. ఇట్లనుటవలన నేను సిపాయిగా భారతదేశము వెళ్లుచున్నానని గాని, యుద్ధము పూర్తియగులోపల రాజకీయాభివృద్ధి యుండదనిగాని అర్థము కాదు. ఎంత విచారముతో నేను సైనికదుస్తులు విసర్జించితినో మీ రూహించుకొనగలరు. సివిలియనుగా నున్నచో భారతదేశమునకును మనకును యెక్కువసేవ చేయగలనను ఉద్దేశ్యముతో నేను సేనాధిపతిపదవిని విసర్జించి రాజప్రతినిధిఉద్యోగము స్వీకరించితిని. భారతదేశములో మిలిటరీ పరిపాలనను నేర్పరచు ఉద్దేశ్యము, బ్రిటిషు ప్రభుత్వమువారు భారతదేశమున కిదివరకే చేసిన వాగ్దానములను, సూచనలను ఉపసంరించుకొను ఉద్దేశ్యము, ఈ వాగ్దానములను నిస్సారమైనవిగా చేయు నుద్దేశ్యము యెంతమాత్రము లేదు.

ఉడుపులు మార్చినంత మాత్రమున సైనికునిచిత్త ప్రవృత్తులు హఠాత్తుగా మారవని మీరు తలచుట సహజము. కాని సైనికుని మనస్సెప్పుడు సైనిక విషయములలోనే నిమగ్నమై యుండునని తలచుట పొరబాటు. పరిపాలనా సంబంధమగు విషయములలోను, రాజకీయాభివృద్ధి చేకూర్చు విషయములలోను యితర దేశములందు నాకుకొంత అనుభవము కలదు. 2 పం॥ ములనుండి రాజప్రతినిధి కార్యవర్గ సభ్యుడనుగానుండి భారతసమస్యల విషయమున, పరిపాలన విషయమున కొంత జ్ఞానము సంపాదించితిని. చాలా విశాలమైన ఆదేశము విషయమై నాకు తెలిసినది బహు తక్కువయని నేను బాగుగా గ్రహించుచున్నాను. ఇచ్చటనుండి బయలుదేరి వెళ్లుకొలది వారములలోపల స్థితిగతులను బాగుగా తెలిసికొనెదను. ఇతరుల సలహా పుచ్చుకొనెదను. నిష్పాక్షికముగా యథార్థ పరిస్థితులను తెలిసికొనుటకు ప్రయత్నించెదను.

ఆర్థిక సౌఖ్యాభివృద్ధి

భారత రాజకీయాభివృద్ధికి సంబంధించిన విషయములకు అత్యంత ప్రాధాన్యము నొసంగుటచే, సాంఘిక ఆర్థిక విషయములలో నెంత అభివృద్ధిజరిగెనో ఇంకెంత అభివృద్ధి జరుగవలసియున్నదో గమనింపబడుటలేదు. ఈ పని ముఖ్యముగా భారతీయులకు సంబంధించిన విషయమనుట నిజమే, కాని, నా సానుభూతివలన ఆర్థిక, రాజకీయ విషయములలో యింకా ఎక్కువ అభివృద్ధిజరుగు అవకాశముండునని ఆశించుచున్నాను.

భారతసైనికులకు సందేశము

ఇంతవరకు నేను భారతదేశమునందలి యితర తరగతులవారికంటే సైనికుల విషయము ఎక్కువగా తెలిసికొంటిని. సేనాధిపతిని విసర్జించినమీదట భారతదేశ సైన్యములన్నిటికిని నేను త్వరలో సందేశము పంపగలను. ఈ యుద్ధములో భారత సైనికులు చూపిన ధైర్యపరాక్రమములకు రాజభక్తికి యిందుమూలకముగా నేను కృతజ్ఞతాపూర్వక వందనము లర్పించుచున్నాను. నాలిజయముల కన్నిటి

(2 వ పేజీ చూడుడు)

అవిష్టంభన తొలిగింప వావెలు ప్రయత్నించును

అందులకు బ్రిటను మంత్రివర్గం తోడ్పడును

లండను, జూను 22:—

వావెలు నియామకము ప్రకటింపబడిన తరువాత, ఆతని పరిపాలనలో భారతదేశ భవిష్యత్తు విషయమై లండను రాజకీయవర్గములవారనేకఊహలు గావించుచున్నారు. రాజప్రతినిధి ఉద్యోగము స్వీకరించిన తరువాత, వావెలుచేయు పనులలో మొదటిది రాజకీయప్రతిష్టంభనం తొలగించుకుమార్గము లరయుటయే యని ఈ వర్గములవారు చెప్పుచున్నారు. వావెలుచేయు రాజకీయ నిర్ణయములను బ్రిటిషుప్రభుత్వమువారు సమర్థింతురని దీనియర్థము. అధికారరిత్యా సంగతులేవియు తెలియకపోయినను భారత జాతీయవాదులకు ఆశ్చర్యము కలిగించుపనిని వావెలు చేయుననియు, భారతదేశములో నందరిని కలియదీసికొని వచ్చుటకు గట్టి ప్రయత్నములు చేయుననియు బాగుగా తెలిసిన రాజకీయ వర్గములవారనుచున్నారు (ప్ర. వి.)

అమెరికా సంతృప్తి

లండన్, జూను 22:—

భారత రాజప్రతినిధిగా ఫీల్డుమార్షల్ వావెలు నియామకము విషయమై అమెరికావారి అభిప్రాయము తెలుపుచు లండన్ టైమ్సు వాషింగ్టన్ విలేఖరి ఇట్లు వ్రాయుచున్నాడు:—

ఈ నియామకము యెవ్వరికి ఆశ్చర్యము కలిగింపలేదు. అమెరికా ప్రభుత్వమువారికి సంతృప్తి కలిగినదని తలచుటకు మంచి కారణములకలవు. 'లిబరల్' పక్షమువారు కొందరు ఆక్షేపించిరి. ఈ లిబరల్ వాదుల తత్త్వము తన కెంతమాత్రము బోధపడుట లేదని సమ్నర్ వెల్సుగారు చెప్పియే యుండిరి. ఫీల్డుమార్షల్ వావెలువంటివాడు రాజప్రతినిధియైన తరువాత యుద్ధనిర్వహణమునందు అలసత్వము జూపడని సర్వత్ర అంగీకరింపబడుచున్నది. దూర ప్రాచ్యములో క్రొత్తవ్యూహరచనా విధానమును, క్రొత్త సేనాధిపతులను యేర్పరుచుటయే బ్రిటిషు ప్రభుత్వమువారి ఉద్దేశ్యమని గూడ ఈ నియామకమువల్ల స్పష్టమగుచున్నది. అమెరికాదేశపు ప్రముఖురాలొకతె న్యూయార్కు టైమ్సులో వ్రాయుచు దూర ప్రాచ్యములో జపానును ప్రతిఘటించు సేనలకు అమెరికను సేనాధిపతిని నియమింపవలెన వ్రాయుచున్నది. అమెరికాలో వావెలు చాలమందితో మాట్లాడెను. చాలా ఉపన్యాసములు చేసెను. అందరికి ఆయన యెడల సదభిప్రాయము కలిగెను. అందరు ఆయనను శ్లాఘించిరి. స్థితిగతులన్నియు వావెలుకు బాగుగా బోధపడినవను అభిప్రాయము అమెరికావారికి కలిగినది.

యుద్ధ సమయములో భారతదేశ స్థితిగతులను అంతర్జాతీయ స్థితిగతులతో సమన్వయము చేసి విచరించుటవసరమై యుండ, అమెరికాలో కొందరు అంతర్జాతీయ స్థితిగతులతో భారతదేశమునకు సంబంధము లేనట్లు తలచుచున్నారు. ఒక్క భారతదేశము విషయమై మాత్రమే గాదు. యుద్ధానంతరము స్వతంత్రము కావలసిన బిరోపాఖండదేశముల విషయమై గూడ వారిట్లు తలచుచున్నారు. అస్వతంత్రదేశముల ప్రతినిధులు తమ స్వాతంత్ర్యమును ఇంటర్వేవాగ్దానముచేయవలెనని కోరుచున్నారు. ఆస్థిరమగు ప్రపంచములో నిట్టి స్వాతంత్ర్యమునకు విలువ యేముండునో వారు విచారింపరు. కాంగ్రెసు పార్టీ, ముస్లిం లీగు పార్టీ, ఈ పార్టీల అభిమానులు తమలో దానుకలహించు స్వాతంత్ర్యవాదులను అన్ని విధముల పోలియున్నారు.

పార్లమెంటు సమావేశం

వెస్టుమినిస్టరు, జూను 22:—

విన్సన్ విరామానంతరం పార్లమెంటు ఉభయ సభలు ఈ దినం సమావేశమయ్యెను.

అమెరికాలో నీగ్రోలకు శ్వేతజాతులకు ఘర్షణ

700 మందికి గాయాలు - 1300 అరెస్టులు

డెట్రాయిట్ (మిచిగాన్) జూను 22:—

డెట్రాయిటులో శ్వేతజాతులకు నీగ్రోలకు గత 24 గంటలలో జరిగిన కలహంవల్ల యిక్కడ సైనికశాసనం అమలుపరుచవలసి వచ్చెను. ఈ అల్లరులలో సోమవారం రాత్రి వరకు 23 మంది చనిపోయిరి. 700 మందికి పైగా గాయాలు కలిగెను. అధికారులు అల్లరుల విషయమై దర్యాప్తు చేస్తున్నారు. అపుడపుడు కొట్లాటలు యింకా జరుగుచుండే యున్నవి. పోలీసులు సైనికులు అల్లరులను అణచి శాంతిని నెలకొల్ప యత్నిస్తున్నారు. కొన్నిచోట్ల అశ్రువాయువుకూడా ఉపయోగింపబడెను. సివిలు అధికారుల కోరికపై సైనికులు సహాయంగా పంపబడిరి. అల్లరులను అణచుమని సైనికులను అమెరికా యుద్ధకార్యదర్శి స్టిమ్సుగారు ఆజ్ఞాపించిరి. అల్లరులు మానుమని రూజువెల్టుగారు ఒక విన్నపం ప్రకటించిరి. 24 గంటలసేపు జాతిద్వేషముతో కల్లోలముజరిగిన డెట్రాయిట్ పట్టణపు వీధులలో యిపుడు కొంతవరకు శాంతి పరిస్థితి ఏర్పడెను.

పంచమ పంజ్జీవారి ప్రోత్సాహం

ఈ అల్లరులు పంచమపంజ్జీ ప్రోత్సాహమనియు దేశంలో ఐకమత్యం చెడగొట్టి యుద్ధయత్నాలకు ఆటంకం కలుగజేయు ఉద్దేశ్యంతో కొందరు ఏజెంట్లవల్ల పురికొల్పబడెననియు వారినిపట్టి తనుకిత్తు విధించాలనియు మేయరు అభిప్రాయం తెలిపెను.

అరెస్టుల సంఖ్య

అల్లరుల నిమిత్తమై ఇంతవరకు 1300 మంది అరెస్టుచేయబడియున్నారు. 36 గంటలసేపు సైనికులు తుపాకులుపేల్చి తీవ్రమైన చర్యగైకొన్నమీదట పరిస్థితులు శాంతించెనని సమాచారం తెలిసెను.

ఒక నీగ్రోస్త్రీని కొందరు పిల్లలను తెల్లవారు చంపారనే వదంతి వ్యాపించుటవల్ల అల్లరిజరిగెనని కొందరు అధికారులు ఎంచిరి.

అమెరికా బొగ్గుపనివారి సమ్మె

రాజీ సంభాషణలు

వాషింగటను, జూను 22:—

ప్రభుత్వకార్యదర్శి హారోల్డు ఇక్సుగారు యుద్ధకార్యదర్శి హెన్రీ స్టిమ్సుగారు యుద్ధకార్యదర్శి పేడు గనులపనివారి అధ్యక్షుడు జాన్ లూయీగారితో యీవాళ ఉదయం సంభాషణలు సాగించిరి. ఉభయులు బొగ్గుపనివారి సమ్మెనుగూర్చి రెండుగంటల సేపు మాట్లాడిరి. వారి యిద్దరి మధ్య మళ్లీ సమావేశాలు జరుగునో లేనో తెలియదు.

యుద్ధ కార్మిక బోర్డు అధ్యక్షుని సూచనలు

ఎక్కువ వేతనాలు కోరుతూ లూయీగారు తెలిపిన కోర్కెలను తృప్తిపరచే విషయమై యే ఏర్పాటులేకుండా గనులపనివారి యూనియనువారు బొగ్గుగనుల యజమానులు రెండేండ్లదాకా సమ్మెచేయకుండే ఒడంబడికను చేసుకొనేలాగున రూజువెల్టు అధ్యక్షుడు నిర్బంధించాలని యుద్ధ కార్మికబోర్డు అధ్యక్షుడు లేఖను వ్రాసినట్లు నమ్మకంగా తెలుస్తున్నది.

సమ్మె మానించుటకు లూయీగారి నిర్ణయము

లూయీగారి నిర్ణయమువల్ల సమ్మె అంతమై యుద్ధ కార్మిక బోర్డువారి సిఫారసులను పనివారు అంగీకరించినట్లే అర్థం యగుచున్నదని తెలుస్తున్నది. రోజుకు 25 సెంట్లు వేతనాల క్రింద అధికముగా యిచ్చుటకు బోర్డు సిఫార్సుచేసెను. పనివారు మొదట రెండు డాలర్లు అడిగి తరువాత తమ కోర్కెను 1 డాలరు 50 సెంట్లకు తగ్గించుకొనిరి.

సమ్మెవల్ల యిప్పటికే 30 వేల టన్నుల ఉక్కు ఉత్పత్తి తగ్గెనని అంచనా వేయబడుచున్నది.

పనివారు సమ్మెమాని పనిలో చేరాలని కార్మిక నాయకుడు లూయీ ఉత్తరువు చేసెను. ఈ ఉత్తరువు మేరకు 530000 పనివారు గురువారంనుండి పనిలో చేరారు.

ధాన్యం రవాణా కంట్రోలు తొలగింపరు

రాష్ట్రప్రభుత్వాల ప్రతిఘటన ఫలితం

ఢిల్లీ, జూను 22:—

ఆహారపదార్థముల రవాణానియమాలను సడలించుచు ఇండియా ప్రభుత్వంవారు అనుసరింపవలసిన డికంట్రోలు విధానమునకు రాష్ట్రప్రభుత్వాలు ప్రతికూలంగా నున్నందున కేంద్రప్రభుత్వంవారు ఆ సూచనలను వదలుకొనిరని తెలియుచున్నది. ఈవిషయమున తీవ్రంగా పోరాడితిమని మదరాసు ప్రభుత్వంవారు బహిరంగంగా తెలిపియుండిరి.

ఈ నిర్ణయం యిపుడు డికంట్రోలు అమలు జరిగిన తూర్పుప్రాంత - అనగా బెంగాలు, బీహారు, ఒరిస్సా, అస్సాం, రాష్ట్రాలకు కూడ వర్తించునేమో తెలియదు. అచట ఉన్నతోద్యోగులు యీస్వేచ్ఛా వ్యాపార విధానమును నిరసించి యుండిరి. అచట ఆహారపదార్థముల ధరలు విపరీతముగా పెరిగిపోయినవి. తూర్పు రాష్ట్రాలలో గూడ లేకిగి కంట్రోలు అమలు జరుపుదురనియే యిచట సూచింపబడుచున్నది.

(ప్ర. వి.)

అర్జంటినాలో అధ్యక్షుని ఎన్నిక

మాడ్రిడ్, జూను 23:—

అర్జంటినాలో అధ్యక్షుని ఎన్నిక సెప్టెంబరు 5 వ తేదీని జరుగునని జవరలు రామిరెజ్ గారు ప్రకటించారని బోయోఆయర్సు నుండి అందిన సమాచారమును స్పానిష్ రేడియో చెలిపెను.

జిబ్రాల్టరు నుండి రెండు బ్రిటిషు నావలు

లండను, జూన్ 23:—

సైనికుల నెక్కించుకొనిరాగల మిత్రనావలు పెద్దనిరెండు జిబ్రాల్టరునుండి అట్లాంటికునుండి మధ్యధరా సముద్రమునకు వచ్చినట్లు జర్మనురేడియో చెప్పెను.

లండనులో విమానదాడి హెచ్చరిక

లండను, జూను 22.—

లండను నేడుదయం రెండవ విమానదాడి హెచ్చరిక జరిగెను.

అటువంటి లావణ్యాన్ని కాపాడుకొనుటకు

రోమ కూపాలలోకూడ క్షుద్రపక్ష్మ పియర్సు సబ్బుతో చర్మంయొక్క సహజ సౌందర్యాన్ని కాపాడుకొనవచ్చును. పియర్సుయొక్క సున్నితనము, రోమ కూపాలలో చొచ్చుకొని, అందలి కల్మషాన్ని తొలగించే శక్తిగలదు. అందులోకలిసిన గ్లిసరిన్ మీ శరీరాన్ని మిసమిస లాడునట్లుచేసి మెత్తగానుంచును. పియర్సుతో తోముకొన్నతర్వాత గాని, చర్మానికి శక్తినిచ్చు దానియొక్క సుగంధాన్ని తెలుసుకోజాలరు. అది మీకు మనోహరమగు ఆహ్లాదకరమైన సుగంధాన్ని ప్రసరింపజేయును.

పియర్సు సబ్బు

Pears Soap

TG. 30-160 A. & F. PEARS LIMITED, ISLEWORTH, ENGLAND

రష్యాతో ప్రత్యేకసంధికై జర్మనులప్రయత్నం

ఈ మిత్రభేదతంత్రం సాగదని సోవియటు హెచ్చరిక

మాస్కో, జూను 22:—

జర్మనీ తమదేశముతో యుద్ధము ప్రారంభించి రెండేండ్లు గడచినందుకును, తమదేశమే పైచేయిగా నున్నందుకును ఉత్సవములు జరుపుచు తత్సందర్భమున రష్యను ప్రభుత్వమువారు పలువరచిన ప్రకటన జర్మనీ బలహీనముగా నున్నదనియు బ్రిటను అమెరికాలు కూడ కలసి దెబ్బకొట్టుటకు మంచి సమయమనియు సూచించుచున్నది. ఇంకను ఈ ప్రకటన ఇట్లు వ్రాయబడెను:—

అక్రమిత బిరోపాస్థితి

బ్రిటిషు అమెరికను విమానదాడుల మూలంగా జర్మనుల యుద్ధపరిశ్రమలు ధ్వంసమైనవి. జర్మను లాక్రమించిన యూరోపు దేశములు ఎదురుతిరుగుటకు తరిచేచియున్నవి. యూరోపు ప్రజలు స్వాతంత్ర్యము కొరకు పోరుచున్న దేశములను, స్వాతంత్ర్యము కోల్పోయి తెపించుచున్న దేశములును కలసి జర్మనీ ఇటలీల పీచమడచు సమయము సమీపగతము. ఇటలీ జర్మనీల ఆంతరంగిక పరిస్థితులు కూడ తికమకలుగానున్నవి.

జర్మనీతో ప్రత్యేకపుసంధి అసంభవము

తనతో ప్రత్యేకముగా సంధిచేసుకొనవలసినదని జర్మనీ రష్యాను ప్రోత్సహించెను... రష్యాకును, ఇతర మిత్రదేశములకును వైమత్యములు కలతలు కల్పించుటకు ఇది చాలా పెద్దయెత్తు. మిత్రదేశముల ఐకమత్యము ముందు ఈ ఎత్తు ఫలించలేదు.

జర్మనీ శక్తి చాలాదరకు క్షీణించుటవల్లనే సంధి తంత్రాంగమునకు పూనుకొన్నదనుట స్పష్టము.

కష్టస్థితి- జర్మను రేడియో ప్రకటన

ఈ రెండేళ్లలో రష్యా యుద్ధము జర్మనీకి అనుకొన్నదానికంటే ఎక్కువ అపాయకరముగా పరిణమించినట్లు జర్మను ఓవర్సీస్ రేడియో తెలియజేసెను.

రష్యాకు సందేశములు

యుద్ధ వార్షికోత్సవ సందర్భమున అమెరికా సంయుక్తరాష్ట్ర ప్రభుత్వ విదేశాంగ మంత్రియను సమ్నర్ వెల్సుగారు సోవియటు ప్రభుత్వమునకు పంపిన సందేశములో, సోవియటు సైన్యములను ప్రజానీకమును చూపిన అద్భుతమగు స్థయిర్యము ముందుతరముల వారిలో స్వాతంత్ర్యమును కొనుక పోరువారికి అనుకరణీయముగా నుండునని ప్రస్తుతించిరి.

న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూను అను అమెరికనుపత్రిక యిట్లు వ్రాసినది:

"వారినంత ఆయుధసామగ్రికేక బ్రిటను దేశమును, యుద్ధ సన్నద్ధమగుటకు అధికముగను ఆలస్యము చేయుచు అమెరికా సంయుక్త రాష్ట్రములను ఉండిన సమయమున రష్యా ఆదుకొనుటబట్టి అవి బ్రతికిపోయినవి. రష్యా లేడిన చో అవికూడ నేను ఆక్రమిస వశమైయుండెడివే. జరిగిన దేమనగా, స్టాలిన్గ్రాడు మొదలను మహా యుద్ధములలో రష్యనులు శత్రుసేనను తుక్కు రేగగొట్టిరి."

ఇటీవల అమెరికా సంయుక్తరాష్ట్రముల అధ్యక్షులను రూజ్వెల్టుగారు ప్రతినిధిగా రష్యాయుద్ధ వార్షికోత్సవమును గురించి తీర్మానములు జరిగెను. అన్ని సంఘములవారును ఆక్రమిస దేశములను కూలద్రోయుటకు ఏకముకావలెనని ఉపన్యాసములు ప్రబోధించిరి. కరాచిలోగూడ గొప్ప బహిరంగసభ జరిగెను.

రష్యాలో పోయియుండిన జేవిస్ గారు కరాచీలో ఉపన్యసించుచు రష్యాతను ఇతర మిత్రదేశములకును మధ్య పరస్పర విశ్వాసమున్నదనే ప్రపంచములో శాశ్వతమగు శాంతి ఏర్పడునని వక్కాణించిరి. ఇతర మిత్రదేశములకును, రష్యాకును ఆశయము లొక్కటేయనియు రష్యా మాటతప్పు దేశము కాదనియు నొక్కి చెప్పిరి.

లండనులో బ్రిటిషు విదేశాంగ మంత్రియగు ఈడెనుగారు రష్యను రాయబారియగు మెయిస్కీగారిని సందర్శించి యుద్ధవార్షికోత్సవ సమయమున, రష్యాపట్ల బ్రిటిషు ప్రభుత్వంవారి సద్భావమును వెల్లడిచేసిరి.

సోవియటు సైనిక విజ్ఞానసంబంధమును వృద్ధిచేయుటకు సైనాలో ప్రతిష్ఠితమైన సంస్థ ఉపన్యాసముల ధైర్యసాహసములను ప్రశంసించుచు సోవియటుప్రధాని స్టాలిను గారిని అభినందించెను.

ఇండియాలో సభలు

ఇపుడు కలకత్తా మొదలను ముఖ్యనగరములలో కమ్యూనిస్టు సభలలోను కార్మిక సభలలోను ఇతర బహిరంగసభలలోను రష్యా యుద్ధ వార్షికోత్సవమును గురించి తీర్మానములు జరిగెను. అన్ని సంఘములవారును ఆక్రమిస దేశములను కూలద్రోయుటకు ఏకముకావలెనని ఉపన్యాసములు ప్రబోధించిరి. కరాచిలోగూడ గొప్ప బహిరంగసభ జరిగెను.

ద్వారపూడికి
న్యూస్ వెండరు కావాలి

ద్వారపూడి, తాడేశ్వరం, ఆలమూరు, నుండేటి మరియు పరిసర గ్రామాలలో మా పత్రికలను మరి స్వంతభాగ్యత్తపై విక్రయించుటకు న్యూస్ వెండరు కావలెను. జీతము 300/- వగైరాలు నెల్లించగలవారే దరఖాస్తులు పంపవలెను.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

ఆక్రోకార్పొ (బర్మా) లిమిటెడ్ యొక్క. సి. సీ. ఆనవారి వద్ద లోగడ వంటవాడుగా వున్న "జో" బి. నాగర్, 9-వ ప్లాట్, 75 పార్కు వీధి, కలకత్తాకు వ్రాసుకోవలసినది గారోరబడుచున్నాడు.

విశ్వబ్రాహ్మణుల విద్యార్థి వేతనము

బి. ఏ., కాని, బి. యస్ సి. గాని చదువు నీవవిశ్వబ్రాహ్మణ విద్యార్థికి వేతనము (సగంజీతము) ఒసగబడును. దరఖాస్తులు నంటనే శ్రీ కే. వీరభద్రరావు, లెక్చరరు, ఏ. సి. కాలేజి, గుంటూరుకు చేరవలెను.

అందరికీ ఉచితము

సోదర సోదరీమణులారా!

ఇది శాస్త్రప్రకారపరి జ్యోతిషము. మీ (12) మాసముల భవిష్యత్తులో మీకు వ్యాపారంలోనికి లాభనష్టములు, ఉద్యోగంలో జయములు, ఇంకొనం, వివాహం, గ్రేమ వ్యవహారాలు, కాపురకలహాలు, అన్ని విషయంగా తెలియుచును. యజ్ఞాలు ఒక పుష్పంలేదు, మీరు జాబ్రువాసి అప్పటికంలు తెలుపుతూ, పోస్టేజీగాను 0-8-0 లు ఇండియన్ కరెన్సీ బిళ్లలు పంపుగానుడు. మీరు దుష్టగ్రహాల బారినుండి తప్పించుకొని విధానం ఉచితంగా పంపబడును.

2 (2-109.)

PROF. DAVAR,
P. B. No. 203(A.P.M.) LAHORE.

రమణవిలాసిని

నిర్వహణము గట్టిపరచి, వారణశక్తిని వృద్ధిచేసి సంతోషములో తృప్తి నొందింపు పరమౌషధం. కూ. 1/- మనదేశంలో ఫ్రీ పోస్టు, 184 వైనాలబారు, మద్రాసు. ఆకేసు:— కారకర్తి కెంకటేశ్వర్లు. అనంతపురము:— వై. సాంబయ్య, జార్జిపేట. ఆదోని:— కే. రుం. ప్రీరు, కోయిలు: లక్ష్మీనారాయణ అండ్ కో, మెయిన్‌బోరు.

సుగంధమే స్త్రీల సౌభాగ్యస్త్రము. ఈ మధురమైన సెంటును వాడి చూడుడు.

ఒట్టో డిల్ బహార్
(రిజిస్టర్డు.)

మా చేతిరుమాలుపై కొద్దిగా వేసుకుంటే దుమ్ముతో నేపటివరకు నిర్మలంగా వుంటుంది. ఇది పువ్వులలోనుంచి తీసి సీసాలలో పట్టబడెను. దాని సుగంధం జెట్టిగాపుండేదు మధురంగాను, నున్నితంగాను వుంటుంది. యిప్పుడు ఒక్క సీసా కొనిచూస్తే, మళ్లీ దాన్ని వదలేరు.

దానిలో మద్యసారమేమీ లేదు. కేవలం పువ్వుల్లోంచే తయారుచేయబడింది. మీ సౌకర్యానికి గాను నారంతీసి చిన్న సీసాలలో పట్టబడినది. వెల ½ ఔన్సు రూ. 1-4-0. 1 డ్రాం అ. -/14/- సంపెడ్ కార్డులు ఉజను అ. 10/-. నెం. 2.

సోల్ ఏజెంట్లు.

ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ, బొంబాయి. 2.

సులభమార్గము
దగ్గు, ఆయాసము
నివారించుకొనుటకు



డిస్ట్రిబ్యూటర్లు:- ఈశ్వర ఫార్మసీ, పి. బి. 127, మద్రాసు.

గంటలపంచాంగం

స్వభాను సం॥ జ్యేష్ఠ బ॥ సప్తమి 1943 సం॥ జూన్ 24 గురువారం

సూ॥ స రా 8-14 పూ॥ భా॥ రా 8-52 వర్జ్యం తె 6-14 ల స్వల్పవర్షం.

బ॥ అష్టమి జూన్ 25 శుక్రవారం

సూ॥ అ॥ సా 6-26 ఉ॥ భా॥ రా 7-53 శేష వర్జ్యం ఉ 7-36 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ జ్యేష్ఠ బ॥ షష్ఠి బుధవారము

వేవెల్ వాగ్దానాలు

"భారతదేశానికి నేను పరమ మిత్రుణ్ణి. భారత రాజకీయాశయాల పట్ల నాకు సంపూర్ణసానుభూతి కద్దు. భారత భవిష్య దభివృద్ధిని గురించి నేను గాఢవిశ్వాసం కలవాణ్ణి."

"భారత దేశంలో మిలిటరి పరిపాలనను గాని, తత్తుల్యమైన ప్రభుత్వాన్ని గాని స్థాపించవలెనన్న సంకల్పం నా కెంతమాత్రము లేదు. బ్రిటిషు ప్రభుత్వంవారు భారతీయులకు ఇదివరలో చేసిన ప్రమాణాలు గాని, వాగ్దానాలు గాని ఉపసంహరించవలెననే వుద్దేశం, నడలించవలెననే సంకల్పం అంతకంటే లేదు."

భవిష్యద్రాజప్రతినిధి ఫీల్డు మార్షల్ వేవెల్‌గారు లండను పత్రికాప్రతినిధుల సమావేశంలో ముచ్చటిస్తూ ఆడిన మాట లివి. యావజ్జీవం రణరంగంమీదనే గడపిన సైనికుని రాజ్యాంగ విశారదు లాక్రమించవలసిన భారత రాజప్రతినిధి స్థానానికి నియమించటంచేత, భారతదేశం ఇకమీదట సైనికపరిపాలనను చవిచూడబోతుందేమో నని సందేహించిన వారికి వేవెల్ సేనాని పల్కిన మాటలు కొంత వూరట కలిగించవచ్చు. కాని, ఇదివరలో రాజప్రతినిధిపదవి నలంకరించిన బ్రిటిషు రాజ్యాంగవేత్త లెందరు ఇట్టి సద్భావాలను ప్రకటించలేదు? ఎందరెన్ని వాగ్దానాలు చేయలేదు? ఇర్విన్ ప్రభువుకంటె (ప్రస్తుతం లార్డు హాలిఫాక్సు నామధేయుడు) భారతదేశానికి పరమమిత్రుడు వేరొకడు లేడని వొకప్పుడు భావించబడలేదా? అంత ఎందుకు? ప్రస్తుత రాజప్రతినిధి లార్డు లిన్‌లిత్‌గో ఇండియా పట్ల తొలుదొలుత ఎంతటి సానుభూతిని ప్రకటించలేదు? భారత జాతీయనాయకుల కెంతటి కూర్పు వాడుగా కనుపించలేదు? తుదకా లిన్‌లిత్‌గో ప్రభువేకదా జాతీయశర్తులను అణచి, కాంగ్రెసునాయకులను కారాగృహబద్ధులను జేసి, గాంధీ మహాత్ముని గడ్డిపోచగా పరిగణించి, ప్రజాపరిపాలనను తుద ముట్టించి, అధికారవర్గాన్ని అందళం ఎక్కించి, ఆడ్డినెన్సులతోనూ, అసాధారణాధికారాలతోను రాజ్యమేలడం! వ్యక్తిపరంగా రాజప్రతినిధి పదవి నలంకరించినవారు ఎంతటి సదుద్దేశపూరితులైతేనేం, ఎంతటి సానుభూతిని ప్రకటించితే నేం, బ్రిటిషు ప్రభుత్వం యొక్క పైఖరిలో మార్పు రానంత వరకూ భారతప్రజలు వీరివల్ల ఆశించదగిన ఉపకార మేమీ వుండదు; అపకారానికి మాత్రం అడ్డు లేకపోవచ్చు. వేవెల్ నియామకానికి చర్చిల్ ప్రభుత్వమే బాధ్యత వహించింది కాబట్టి, మే మిదివరకు సూచించినట్టు చర్చిల్ బ్రిటిషు ప్రధానామాత్యుడుగా వుండేంతటి వరకూ, లేక చర్చిల్ విధానాన్ని బ్రిటిషుమంత్రు లవలంబించేంతటి వరకూ, భారతదేశపు పరిస్థితుల్లో చెప్పదగిన మార్పేమీ సంభవించటానికి అవకాశం లేదు.

వేవెల్ సేనాని నియామకం ముప్పాతిక మూడుపాళ్లు మిలిటరి కారణాలవల్లనే నిర్ణయించబడినట్టు వూహించవచ్చు. జపానుపైననూ, జపాను ఆక్రమణలో వున్న బర్మా, మలయా మొదలైన దేశాలపైననూ దండయాత్ర సాగించవలసిన తరుణం సమీపించుతుండటంచేతా, భారత దేశంనుంచే ఈ దండయాత్రాసంరంభం యావత్తూ జరగవలసివుండటం చేతా, వేవెల్, ఆకిన్‌లెక్కు సేనానులవంటి సమరశాస్త్రజ్ఞులకు భారతపరిపాలన నప్పగించి, తూర్పు ఆసియా సైనిక నాయకత్వాన్ని బహుశా అమెరికనులకు కట్టబెట్టి, యుద్ధకార్యాలను నిర్వహిద్దామని బ్రిటిషుమంత్రివర్గం వుద్దేశించివుండవచ్చు. అందుకనే, వేవెల్ సేనాని కూడా 'భారతదేశంయొక్క అభివృద్ధి, విజయవంతమైన యుద్ధ నిర్వహణ మీద ఆధారపడి వుంటుంది' అనీ, 'భారతదేశం ఎంత త్వరగా, ఎంత సంపూర్ణంగానైతే యుద్ధప్రయత్నాలకు సహాయపడుతుందో, అంత త్వరగా యుద్ధచ్ఛాయలు భారతదేశం మీదినుంచి తొలిగిపోయి, ఇండియా సంపూర్ణ స్వపరిపాలనాశయాన్ని సాధించుకోగలుగుతుంది' అనీ అన్నాడు. ఇండియా సంపూర్ణ స్వపరిపాలనను అనుభవించటానికి యుద్ధభయం పూర్తిగా అంతరించవలెనని వేవెల్ సేనాని చెప్పిన మాట నిజమే కావచ్చు. అయితే, యుద్ధం విజయవంతంగా ముగియటానికీ, భారతదేశం యుద్ధప్రయత్నాలకు సంపూర్ణంగా సహాయపడటానికీ భారతప్రజలనూ, భారతప్రజాప్రతినిధులనూ సుముఖులుగా చేసుకోటం అవసరం కాదూ? ప్రజాప్రతినిధుల సహకారం లేకుండా ప్రస్తుతం దేశంలో జరిగే యుద్ధప్రయత్నం యావత్తూ ఎంతమాత్రం తృప్తికరం కాదని గ్రహించదగిన అర్హత వేవెల్ సేనానికంటె ఎక్కువ ఎవరికున్నది? సైన్యంలో చేరి పనిచేయటానికి విద్యాధికులైన భారతయువకులు ముందుకు రావటం లేదని ఈ వేవెల్ సేనాని కాదూ ఇదివరకన్నది? ఆధునిక యుద్ధనిర్వహణకు కేవల సైనికులే గాక, సామాన్య పౌరులసహకారంకూడా ఎంత అవసరమో గ్రహించదగిన సమరపరిజ్ఞాతలు కాబట్టి ఫీల్డు మార్షలు వేవెల్, జనరల్ ఆకిన్‌లెక్‌గార్లు యుద్ధం ముగియకపూర్వమే భారతప్రజాశయాలను తృప్తిపరచటానికి ప్రయత్నిస్తారేమో ననే ఆశాలేశానికి కూడా కొంత అవకాశం లేకపోలేదు. 'యుద్ధం ముగియనిది భారతదేశంలో రాజకీయాభ్యుదయం అసంభవమని నామాటలకు అర్థం కాదు' అని వేవెల్ సేనాని అన్నమాటలుకూడా ఇట్టి ఆశాంకురానికి కొంత దోహదం కలిగించకపోవటం లేదు. మా లండన్ ప్రత్యేకవిలేఖరి వూహించుతున్నట్టు భారతరాజకీయప్రతిస్థంభనం పరిష్కరించటానికి వేవెల్‌గారు పూనుకోటమే వాస్తవమైతే వేవెల్ సేనాని ఉత్తమ సైనికుడే గాక, ఉత్కృష్టరాజ్యాంగవేత్త అని కూడా విశ్వవిఖ్యాతి నార్జించుకో గలుగుతాడు.

శ్రీ అ. కాళేశ్వరరావు గారి విడుదల

మదరాసు, జూన్ 23:—

శ్రీ ఎ. కాళేశ్వరంవుగారు మాజీ పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి ప్రస్తుతం వేలూరు జైలులో డిటినియుగా నున్నవారికి, జబ్బుగానున్న కారణమున ఎట్టిషరతులులేక విడుదల చేయుటకు ప్రభుత్వమువారు ఉత్తరువు చేసిరి.

ఐరోపాదండయాత్రకు నిరంతర సన్నాహములు

అమెరికామంత్రి వివరణ

అమెరికా బలాభివృద్ధి

వాషింగటను, జూను 22:—

యూరోపుపై దండయాత్రకు మిత్రమండలి విధివిధానము లేకుండా సన్నాహములు చేయుచున్నదని అమెరికా సంయుక్త రాష్ట్రముల నౌకాదళశాఖా మాత్యులకు నాక్స్‌గారు పత్రికా విలేఖరుల సమావేశములో చెల్లడించిరి. బ్రిటిషు అమెరికను సేనలు యూరోపులో ప్రవేశించి జర్మనీకి కెడువ రంగము కల్పించవలెనను ఆందోళనను రష్యాయూరల బయలు దేర దీసినదిగా అని పత్రికా విలేఖరు లడిగిన ప్రశ్నకు ఇదిపిరి సమాధానము.

విమానవాహక నావల తయారు

1941 కన్న 1943 సం॥ ఆఖరున అమెరికా సంయుక్త రాష్ట్రముల విమాన వాహక నావల (విమానములను మోసికొని పోవు నావల) సంఖ్య కొన్ని రెట్లు పెరుగునని నాక్స్‌గారు నొక్కి చెప్పిరి. ఈ నావలను నింపుటకు తగినన్ని అమెరికను విమానములున్నవనిరి.

మార్షలుగారి అంచనా

యూరోపుపై దండయాత్రకు మిత్రసేనలను నడుపుటకు అమెరికా సంయుక్త రాష్ట్రముల భూసైన్యముల కధిపతియగు మార్షల్‌గారిని నియమించుతరని ప్రతీతిగా నున్నది. శత్రువులను ఓడింపగలుగుదుమను స్థైర్యమునకు ఈ క్రింది కారణములు కలవని మార్షల్‌గారు చెప్పిరి:—

"జర్మనీ యుద్ధపరిశ్రమలు బాంబుల వల్ల నాశనమైనవి. నావలను ఆయుధములను ఉపయోగించు విషయమునను యుద్ధతంత్రము విషయమునను, కలసి యుద్ధము చేయుటలోను మిత్రదేశములమధ్య అపూర్వమగు ఏకీభావము కుదిరినది. ఫిరంగులను టాంకులను నావలను విమానములను ఉపయోగించుటకు తగినంత మందిని అమెరికా సంయుక్తరాష్ట్రములు తయారుచేసినది.

రష్యనుసేన జర్మనీకి ఉపద్రవకారణముగా నున్నది. జైనావారికి ఎక్కువగా ఆయుధములను పంపుచు వాటిని వాడుటలో వారికి మంచిశిక్షణ ఇచ్చుచున్నాము కనుక జైనావారు జపాను సేనలను తరిమి వేయగలరు."

అన్నగా విమానదాడులవల్ల విజయము చేకూరదనియు, విమానసంగ్రామముతోపాటు సేనలుకూడ పోట్లాడుటవల్లనే ట్యూనీసియాలో విజయము తటస్థమైనదనియు మార్షల్‌గారు సిద్ధాంతీకరించిరి.

జపానుకు విమాన నష్టము

సుమారుగా నారుమీద ఇటీవల 120 జపాను విమానములలో 94 ధ్వంసమైనవనియు ఇంతకుప్ప విమాన నష్టమును జపాను ఎట్లు ఓర్చుచున్నదో తమ కాశ్చర్యము కలుగుచున్నదనియు చెప్పిరి.

ఇటలీకి జర్మనుసేన

ఇటలీకి జర్మనులు కొంతసేనను పంపినట్లు తెలిసినదికాని అది పెద్దసేన కాదు.

ఆస్ట్రేలియా విమానబలం

అభివృద్ధి గావింపబడునని కర్టిన్ ప్రకటన

కాన్బెరా, జూను 22:—

ఆస్ట్రేలియా విమానబలం 60% అభివృద్ధి చేయబడునని ఆస్ట్రేలియా ప్రధాని కర్టిన్‌గారు ప్రతినిధులసభలో యీవారం ప్రకటించిరి. ప్రభుత్వంపట్ల అవిశ్వాసం జలుపుతూ ఫాడెక్‌గారు గావించిన ప్రతిపాదనకు ప్రత్యుత్తరముగా కర్టిన్‌గారు యీ ప్రకటన చేసియున్నారు.

ప్రస్తుత ప్రభుత్వం జాతీయప్రభుత్వమునకు విముఖముగానుండుటా పరిశ్రమలయందు ఆపేక్షయు యొక్కయు వ్యవహారాలను, ఆర్థిక వ్యవహారాలను సరిగా నిర్వర్తించలేదనే ఆరోపణలపై చర్చజరుగుట కిదుడు అవకాశమున్నది.

దండయాత్ర నిరోధించుటానికి కావలసినంత విమానబలము సంపాదించుటకు డా॥ ఇవాట్ గారు అమెరికాలో యిప్పుడు రూజవెల్టు అధ్యక్షుని అనుమతి బడసియున్నట్లు కూడా కర్టిన్‌గారుచెప్పిరి. అమెరికానుండి విమానాల సప్లయి అనియతమని ఆస్ట్రేలియా విమానబలం 60% ఎక్కువగును.

ఒక శత్రువిమానం కూల్చబడెను

లండన్, జూను 22:—

విమానమంత్రిత్వశాఖవారు ప్రకటన యిట్లు చదువుచున్నది. నిన్నరాత్రి ఇంగ్లండు తీరభాగమున, ఆగ్నేయభాగమున కొద్దిగా శత్రువిమాన సంచలనముండెను. అక్కడక్కడ కొన్ని స్థలాలలో బాంబులుపడెను. లండను ఏరియాలోకూడా బాంబులు పడెను. కొద్ది ఆస్తి ప్రాణనష్టాలు కలిగెను. ఒక శత్రువిమానం నాశనమొనర్చబడెను.

బళ్లారి జిల్లాలో శిస్తుల రెమిషను

బుణాల వసూళ్లుకూడ వాయిదా వేయబడెను

మదరాసు, జూను 22:—

బళ్లారిజిల్లాలో కొన్ని భాగములందు వానలులేక పంటలు పోయినందున శిస్తు వసూళ్లు యిదివరకే వాయిదా వేయబడినది. ఇపుడు బళ్లారి జిల్లాలో బళ్లారి, రాయదుర్గ, శిరుగుప్ప, ఆదోని, ఆలూరు, హరపనహళ్లి, హడగల్లి, హర్పనహల్లి, కిడ్లిలి, యమ్మిగనూరు తాలూకాలందు 443 గ్రామాలలో 1352 ఫస్లీయందు మెరకశిస్తు రెమిషనులు యీదినవరేతిగా చేసిరి.

నాలుగణాలకు ఎక్కువ 6 అణాలకు తక్కువగవుండిన 9 గ్రామాలలో నూటికి 50 వంతు శిస్తు తగ్గించబడెను. 2 అణాలకు ఎక్కువ 4 అణాలకు తక్కువవుండిన 98 గ్రామాలలో నూటికి 75 వంతున 2 అణాలకు తక్కువవుండిన 336 గ్రామాలలో నూటికి నూరు శిస్తు తగ్గించబడెను.

కరువుప్రదేశాలు ప్రారంభించిన తాలూకాలందు రెండేండ్లు వరుసగ పంటలు పోయినచోట యింకను ఎక్కువశిస్తు రెమిషను ఒసంగబడెను. దాని మొత్తంకోటి. 9,30,788 పైన దెలిపిన శిస్తురెమిషను పౌరకార్యములు ఆత్మేపణలేని శిష్టజనుల సాయనకు, క్విట్ కెంటు లేక జోడి నెల్లించు మైనరు ఇనాందారులకు, శ్రోత్రియం మైనరు ఇనాందారులకు, తాత్కాలికంగా అసైన్‌మెంటు జరిగిన భూములకు రయిత్వారీపట్టం భూములకు గల మరతులతోనే సాగుచేసుకుంటున్న మైనరు ఇనాం పట్టం భూములకును కూడ వర్తించును.

రెమిషను ఒసంగబడిన గ్రామాలన్నింటిలో బుణం వసూళ్లువచ్చే భిక్షికి వాయిదా వేయబడెను. బాకీయున్న శిస్తు వసూలు కూడ 1353 ఫస్లీవరకు వాయిదా వేయబడెను.

మదరాసులో సోవియటు దినోత్సవం

కమ్యూనిస్టుపార్టీవారు ఏర్పాటు చేసిన సోవియటు దినోత్సవం నిన్న సాయంకాలం ని. చక్రయ్యచెట్టిగారి అధ్యక్షతను రాయపురం రాబిన్సను పార్కులో జరిగెను. రష్యా రెండేండ్లలో యుద్ధం సాగించి జర్మనీని ఎదిరించి సాధించిన విజయమును కొనియాడుచు పలువురు ఉపన్యసించిరి.

రష్యాలో అనేక జాతులేగా లున్నప్పటికి అందరుకలసి శత్రువును ఎదిరించి గట్టిగా చేతనే యింతటి అద్భుతమగు విజయమును బడయగలిగిరని చక్రయ్యచెట్టిగారు తెలిపిరి. మనదేశంలో గూడ అన్నిపార్టీలవారు దేశకార్యము పాటుబడినచో జీవాభివృద్ధికరమగు కార్యము తెల్సో చేయవచ్చునని రి. ఆహార సమస్యగూర్చి జిల్లాచు అధికారులు బాగానే పనిచేసినా గాని, యింకా తగినట్లు పరిస్థితులను అర్థంచేసుకోలేదన్నారు. ఆర్మ్యగం, రుక్మిణమ్మ, కిస్టెనుగార్లు తదితరులు రష్యాగూర్చి ఉపన్యసించిరి.

యం. యు. సి. పోకీ

మదరాసు, జూను 23:—

పైపోకీ పందములలో నిన్న సాయంత్రం యం. యు. సి. జట్టుకును నగర జట్టుకును జరిగిన పోటీ సమమయ్యెను. ఉభయపక్షములవారు చెరి ఒక గోలు చేసిరి. ఈ ఆట రేపు తిరిగి జరుగును.

వేవెలు ప్రకటన

(1-వ పేజి తరువాయి)

కిని భారత సైనికులే కారకులగుటచే వారి యెడల నేను సర్వదా అభిమానము, ఆదరభావము కలిగియుందును. భారతదేశమునకు వచ్చి ప్రాతిమిత్రులను కలిసికొందును. త్రోత్తి వారిమైత్రి సంపాదింతును.

భారతభవిష్యత్తులో నమ్మకము

ముందు కష్టము లున్నవని గ్రహించుచున్నాను. కాని భారతదేశ భవిష్యత్తులో నాకు సంపూర్ణమగు నమ్మకము కలదు. భారతదేశపు పూర్వఘనతకు, వైశాల్యమునకు, జనాభాకు, దయాదాక్షిణ్యాది సత్సంప్రదాయములకు తగిన స్థానమును చేకూర్చుటకు బుద్ధిమంతులు, సుశీలురులునువారి సహాయము లభించునని ఆశించుచున్నాను.

పత్రికలకు కృతజ్ఞత

సాధ్యపోయినను, ప్రభుత్వమువారును నాకు చేసిన గౌరవమున కెంతయు కృతజ్ఞుడను. భారతదేశపత్రికలో నతి క్లిష్టమయినన నాపైగల గొప్ప బాధ్యతనుగూడ నేను గ్రహించుచున్నాను. ఈ యుద్ధంలో పత్రికలు నా తోడుల నూచిన సహాయ్యాన్ని మరువకు శెలవెంకయు కృతజ్ఞుడను. దేశవారికి తెలిపిన సహాయ్యములను వారు జాలినందుకుగూడ కృతజ్ఞుడను. తలవనితలంపుగా జరిగిన ఈ నియామకమును వారు అభిమానముతో స్వీకరించిరి. భారమును త్రోత్తి బాధ్యతలను నిర్వహించుటలో పత్రికలెంతో దోహదమగునో నేను గ్రహించుచున్నాను.

మదరాసులో పాడియావుల కొరత

విచారణ సంఘంవారి సిఫార్సులు

మదరాసు, జూను 22 —

చన్నరాష్ట్ర పశుపృద్ధిసంఘం (బోర్డు) వారి ఉపసంఘంవారు మదరాసు కార్పొరేషనుకి పాడియావులను కొనాడి పాలసప్లయి ఎక్కువ చేయుటకుగూర్చి మదరాసు కార్పొరేషనుకి శిఫార్సులుపంపిరి. ఈ ఉపసంఘం 1942 లో నియమింపబడింది. నగరానికి సాలీనా 12000 పశువులు పాల వ్యాపారమునకై నెల్లూరు గుంటూరు జిల్లాలనుండి యితర జిల్లాలనుండి రప్పించబడుచున్నవనియు, నూటికి 60 వంతు పెయ్యలు తిండిలేక చనిపోవుచున్నవనియు, పట్టిపోయిన ఆవులు కసాయివారికి అమ్మబడుచున్నవనియు కావున పాలు సమృద్ధిగ లభించక నీరుకల్పి అమ్ముచున్నారనియు, యీసంఘంవారు తెలిపిరి. నగరానికి చేరువనుండు గ్రామాలలో పశువులను పెంచినచో సంతృప్తికరంగా నుండునని రి.

పాడియావులను క్రమేపి కొన్ని గుంపులుగా నగరంనుంచి బయటకు పంపివేసి, నగరాన్ని 8 భాగాలుగా విభజించి రెండేండ్లలో అన్నిభాగాలనుండి వ్యాపారాన్ని ఉంచుకునే ఆవులను తొలగించాలనియు, అట్లా పంపివేయు పాలవారికి అధికారులు రవాణాసౌకర్యాలు చేయాలనియు, గ్రామాలలో వాటిని పెంచుటకు తగిన సదుపాయాలు చేయాలనియు, కో ఆపరేటివు మిల్కు సప్లయి సంఘాలకు ప్రోత్సాహంచే వాటివ్యాపారం యెక్కువ చేయాలనియు, నుంచిపాలు విక్రయించే డిపోలు 8 భాగాలలోను 8 కార్పొరేషనువారు యేర్పాటు చేయాలనియు, స్వంతి ఉపయోగానికి ఆవులను పెంచుకొనేవారికి లైసెన్సు యివ్వాలనియు, శిఫార్సుచేసిరి. పట్టిపోయిన ఆవులను గ్రామాల మందలకు పంప సౌకర్యము లొసంగవలెనని రి.

ఎద్దునాళ్లు—అణా బహుమతి

ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించుచున్నారు:—

మోటారు సైకిలు నెడిపోకుండా, రోడ్లపై నుండు ఎద్దునాళ్లు ఏరితెచ్చియిచ్చుబడిపిల్లలకు, బాలభటులకు ఆరింటికి 0-1-0 అణా బహుమతి యిచ్చు విధానం బాగాగలేదని విమర్శించుచు ఒకరు పత్రికలో వ్రాసిరి. పూర్తిగ నున్న నాడ మూడకున్నచో 0-1-0 యివ్వకుండేదని విలేఖరి సూచించెను.

అది సరికాదు. ఈవిధానం ఫిబ్రవరిలో ప్రారంభమైనది. ఆనెలలో 25055, మార్చి నెలలో 115,108 ఏప్రిలులో 1,31,994 నాళ్లు తెచ్చి యిచ్చినవారికి బహుమతులొసంగబడెను. బహుమతులు యిచ్చుటకు రోడు ట్రాఫికు బోర్డుల కార్యదర్శులకు యిచ్చు అడ్వాంసులు మూడింతలు చేయబడినవి. పూర్తి నాడాలేమూడాలని బహుమతులిచ్చు యజమానులు! ఖచితంగా కోరరాదనియు ఒకటి దొరికితే ముక్కలు చేసి రెండు బహుమతులు పుచ్చుకోకుండా జాగ్రతపరించిన చాలునని యు, అధికారులకు సూచింపబడెను.

ఈ నాళ్లు వసూలు చేయుటయందు జాతీయ యుద్ధరంగంవారు చూలాతోడ్పడ్డారనియు మోటారుడ్రైవరులుకూడ గంటకు 30 మైళ్ళకుమించి రోడ్లపై నడిపించరాదని సూచింపబడెననియు ప్రభుత్వంవారు ప్రకటించిరి.

బియ్యం పర్తకునికి జరిమానా

వాల్టాక్సురోడులో బియ్యం వర్తకుడగు యస్. పి. పెరుమాళు చెట్టి అనువతిడు బియ్యం కొన్నవారికి రసీదు యివ్వనందుకును, అట్టి రసీదుల ప్రతులు తనచెంతనుంచుకొనక పోయినందుకును ప్రధాన రాజధాని మేజస్ట్రేటు ఆతనికి 100 రూపాయలు జరిమానాను దేశరక్షణ నిబంధనలక్రింద యీనేరం విధించెను.

పెట్రోలు కొరతవల్ల టాక్సీలు మూలబడినవి

మదరాసు నగరంలో అద్దెకు తిరుగు మోటారు టాక్సీలకు రేషనింగు ప్రకారం యిచ్చే పెట్రోలు బాలనందున నిన్నటినుండి సుమారు 100 టాక్సీలు అద్దెలు నడుపుట మానుకొన్నవి. అందుచే స్టాండులలో వాటి సంఖ్య తగ్గినది. రిక్షాలకు అద్దెలు జాస్తి అయినవి.

రాష్ట్రంలో జాడ్యాలు

జూను 12 వ తేదీతో అంతమయ్యేవారమునందు యీ రాష్ట్రంలో కలరా 1192 మందికి వచ్చి 681 మంది మరణించిరి. స్పోటకం 384 కి వచ్చి 49 మంది మరణించిరి. మలేరియా లేదు. స్పోటకం విశాఖపట్నాలో ఎక్కువగను, యింకా 18 జిల్లాలలో తక్కువగను నుండెను. కలరా, బళ్లారి జిల్లాలో ఎక్కువ.

ఆర్థిక జీవిత వ్యయము

మదరాసులో కార్మిక జీవిత వ్యయసూచిక సంఖ్య జూను 19 వ తేదీతో అంతమయ్యేవారములో 180 వుండెను. అంతకు ముందువారము కన్న ఒక పాయింటు ఎక్కువ. రాగులు, పప్పులు, నూనె, చక్కెర ధరలు పెరిగినవి.

ఆంధ్రవిశ్వవిద్యాలయం

ప్రాచ్యభాషాపరీక్షా ఫలితాలు

గుంటూరు, జూను 23:—

ఈ క్రింది నెంబర్లు గలవారు గత ఏప్రిలులో జరిగిన ప్రవేశ పరీక్షలలో నుత్తీర్ణులయిరి.

విద్యాప్రవీణ

సాహిత్యము:— 8 14 15 29 42 46 47 54 55 56 57 60 61 64 65 67 69 72 75.

వ్యాకరణము:— 69 70.

మీమాంస:— 11 42.

వేదాంత:— 11 42.

ఆయుర్వేదము:— 38 మరియు 73.

భాషాప్రవీణ

తెలుగు:— 1 6 7 8 13 14 16 17 18 19 21 22 23 26 27 28 29 30 33 34 35 42 48 49 51 56 60 61 62 64 65 66 67 75 76 ఎ.

ఉరియూ:— 25.

ఉద్యోగుల మార్పులు

మదరాసు, జూన్ 23:—

ఎస్. ఎస్. గజేంద్రగడ్కరు, కర్నూలు పడమర డివిజను జిల్లా ఫారెస్టు ఆఫీసరుగ నియమింపబడిరి.

డా॥ ఎం. రామస్వామినాయుడుగారు, సివిలీసు అసిస్టెంటు డైరక్టరు ఇన్స్పెంబరు 10 నుండి 3 నెలలు పింఛను గైకొనుటకు ముందు సెలవొసంగబడిరి.

కె. జగన్నాథరావుగారు, జిల్లావ్యవసాయశాఖోద్యోగి జూను 22 నుండి 1 నెల సెలవొసంగబడిరి.

జి. ఎం. ఫ్రేజరికుగారు బెజవాడ అసిస్టెంటు సూపరింటెండెంటు ఇంజనీరు 2 నెలలు సెలవొసంగబడిరి.

ఆకాశమండలంలో విచిత్రదృశ్యం

సిమ్లా, జూను 22:—

ఈ నెల 16 వ తేదీని అర్ధరాత్రివేళ సిమ్లాలో ఆకాశంమీద అత్యంత సుందరమును అత్యద్భుతమును అమిత వేగోపేతమును అయిన ఒక నక్షత్రం కనబడ్డది. గడియారం సరిగా 12 గంటలు కొట్టుతూ వుండగా గాఢమైన ఊదారంగుతో కలిసిన నీలిరంగు కలిగిన యీ నక్షత్రం ఆకాశాన్నంతా తన తేజస్సుతో ప్రకాశింపజేసింది. ఈ నక్షత్రం ఒక క్రికెటు బంతికంటే కూడా పెద్దదిగా వుంది. క్రమక్రమంగా దాని ప్రకాశము మరింత అధికమయింది. మిక్కిలి గాఢమైన పాదరసపు ఆవిరి దీపంకంటేకూడ ఎక్కువ ప్రకాశంతో యీ నక్షత్రం వెలిగింది. ఇది క్రమంగా భూమివంకకు దిగువరుతూసంచారంచేసింది. చివరకు ఆకాశంలో పశ్చిమ దిఙ్మండలంలో పగిలింది. దీనిలోనుంచి వేలకొద్దీ చిన్నచిన్న నక్షత్రాలు బయలుదేరాయి. వాటిప్రకాశం వల్ల ఆ ప్రదేశమంతా పట్టపగలులాగే కనబడింది.

నేపిల్సులో ఫ్యాక్టరీలపై బాంబులు

కాన్సెల్లో వద్ద టార్పెడో ఫ్యాక్టరీపై మిత్రవిమానదాడి

కైయిరో, జూన్ 22:—

ఇటలీ దక్షిణభాగంలో కొట్టుకొనవున్న (1) రెగ్గియోడి, కాబ్రియామీదను (2) సాంగియోవానీమీదను నిన్న పట్టపగలు మిత్రవిమానాలు బాంబులు వేసెను. ఇవి రెండున్నూ ఇటలీలోని రైలుమార్గములకు కట్టబడపడి స్టేషనులు. అనతి రైలుమార్గం ధ్వంసంచేయబడెను. అనతిచేవులు ధ్వంసం చేయబడెను. 40 శత్రువిమానాలు ఎదిరించుటకు వచ్చెను. వానిలో 20 విమానాలు పడగొట్టబడెను. జూను 20 వ తేదీ రాత్రి కూడా ఇచటనేబాంబులు వేయబడెను. కిలీసు రేవులో 4 శత్రువిమానాలుండెను. వానిమీద బాంబులను ప్రయోగించగా ఒకవిమానమండి పోగవచ్చెను. మిత్రవిమానాలన్నియు క్షేమంగా తిరిగి వచ్చెను. పోర్టో అన్సియోమీదా మీదను, పాలెర్మోమీదను బాట్టిపాగ్లియా మీదను కూడా బాంబులు వేయబడెను.

నేపిల్సువై విమానదాడి

నేపిల్సుకు దక్షిణంలో ఉన్న సాలెర్నో మీదను బాట్టిపాగ్లియామీదను బాంబులు వేయబడుటవల్ల అనతి ఫ్యాక్టరీలకు రైలు మార్గములకు పాడా నెబ్బతిలెను. ఈ విమానదాడిలో 3 శత్రువిమానాలు ధ్వంసమైనవి. మన విమానాలు తిరుగు కన్పించుటలేదు.

కాన్సెల్లోనగరం నేపిల్సునకు సమీపంలో ఉంది. ఇదు టార్పెడోలను తయారుచేసే ఫ్యాక్టరీ కలదు. ఈ ఫ్యాక్టరీపై బాంబులుపడి పాడు ఎక్కువమైనది. విమానదళముల స్టేషన్ల దీపాలుకూడ ఇచటనలదు. అనతి కూడా ధ్వంసమైనది.

నేపిల్సు నగరంలోని ఫ్యాక్టరీలమీద పాడా బాంబులు వేయబడెను. అనేక రైలు ఇంజనులను బాగాచేసే కర్మాగారములు కలవు. వానిమీద బాంబులుపడెను. అక్కడ రైలు వాగనులలో సగం పాడవడెనని.

సంపాదక లేఖ :

రాయలసీమ కౌమానికి వసూళ్లు

సెంట్రలు కమిటీ స్థాపించడం అవసరం

ఆంధ్రపత్రికా సంపాదకులకు

అయ్యా, 18 వ తేదీ ఆంధ్రపత్రికలో తాముగ్రాసిన 'శోచనీయము' అనే సంపాదకీయాన్ని చూచాను. తమరు నిష్పక్షపాతంగా దూరదృష్టితో ఈవ్యాసం వ్రాసినందుకు అభినందించుచున్నాను.

తమరు వ్రాసిన సంపాదకీయం చివర "రాయలసీమ కౌమానికి వారిని వేళలు వేళలో వేళ్ళెరు సంస్థలు అనేకం ప్రత్యేక ప్రత్యేకముగా ద్రవ్యాన్నీ, వస్తు సామగ్రినీ వసూలు చేస్తున్నవి." అని అన్నారు. ఇంతవరకు నా పత్రికా పఠనానుభవాన్ని బట్టి చందాలు వసూలు చేస్తున్నట్టు చూస్తున్నది రైతుసంఘాలు, యువజనసంఘాలు, విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాలు, కమ్యూనిస్టు పార్టీ మాత్రమే పొందుపరుచుచున్నవి. ఈ సంఘాలు విడివిడిగా వసూలు చేస్తున్న మాట నిజమే గాని ఈ సంఘాలు ఆంధ్రరాష్ట్ర రైతుసంఘానికి తాము వసూలుచేసిన ధనాన్ని వస్తువులను, ధాన్యాన్ని పంపుచున్నవి. ప్రభుత్వానుమతి లేనందున ధాన్యం ఏజిల్లా లోది ఆ జిల్లాలోనే ఉండిపోయింది వసూలు, వస్తువులు, ధనం అంతా రాష్ట్ర రైతుసంఘానికి పంపడం అని కరువుప్రాంతాలకు పంపడం జరుగుచున్నదని జిల్లాలలో తిరుగుచున్న నాకు అనుభవం ఉన్నది.

ఈ విధిగసంఘాలు విడివిడిగా వసూలు చేయడం మంచిదే. ఎందువల్లనంటే ఆయా సంఘాలవారు తమతమ వసూలుమీద పోయినపుడు తమమిత్రులవద్ద తమ పలుకుబడిని వినియోగించడానికి వీలుగాలు ఎక్కువగా వసూలుచేయడానికి కీలవుతుంది. దీనివలనూ లలోను దీనిని సమన్వయ పరచడంలోను, రాయలసీమ కందించడంలోను ఒక కేంద్రీకృత కార్యక్రమం ఉండాలి. అందుకై మీరన్నట్లు నిజముగా ఒకసంఘం ఉండవలసిందే. అందుకై ఆంధ్రమహాసభ ముందడుగువేసి ఇప్పటికి అప్పజే చొరవ తీసికొని రాయలసీమకరువునిధికి చురుకుగా పనిచేస్తున్న విద్యార్థిసంఘాలు, మహిళా సంఘాలు, రైతుసంఘాలు, యువజనసంఘాలు, కమ్యూనిస్టుపార్టీల ప్రతినిధులను, కాంగ్రెస్ మొదలగు పెద్దలను కలిపి ఒక సెంట్రల్ కమిటీ పనిచేయడం మంచిది. అందుకు రాష్ట్ర రైతుసంఘంకూడా సంసిద్ధంగా ఉన్నదని ఇందుకుపయుక్తమైన కాంగ్రెస్ పెద్దలతోను (బయటఉన్నవారితో), ఆంధ్రమహాసభతోను వ్యవహరించినకూడా దీనిని విన్నాను.

ఈవిషయమై మీరు మాత్రం కార్యక్రమం యిచ్చి ముందడుగు వేసినందుకు మరొకసారి అభినందించదగినయండి. మీరు ఆంధ్రులను హెచ్చరిస్తూ ప్రబోధించవలసిన అవసరమేమీలేదు. ఇప్పటికే చిచ్చిన చిక్కుబాటు వున్న ప్రజానీకంలో ఉత్సాహం తేక పోవడంగాని, పనిచేసేవారు లేకపోవడంకాని కాన్పించడంలేదు. పెద్దలలో తలలు గూడవడంలేదని బోధపడుతున్నది.

ఇట్లు

(మాచిలులు) గోపాలకృష్ణయ్య.

బైరవల్లి.

తెనాలి తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ

తెనాలి, జూన్ 20:—

పైచుమహాసభ తెనాలితాలూకా అమృతలూరు గ్రామంలో కంకణాల కోటేశ్వరరావుగారి అధ్యక్షతను జరిగినది. తాలూకా నుండి 117 మంది మెంబర్లు వచ్చిరి. ఉదయము 10 గంటలకు శ్రీమతి ఉదయమ్మగారిచే ఎర్రజెండా ఎగురవేయబడెను. గ్రామ ముఖ్యులేకాకుండా పూరేగింపు సాగింపబడెను. సాయంకాలం శ్రీ మానికేనేని బసవపున్నయ్యగారి అధ్యక్షతను బహిరంగ సభ గావింపబడెను. ఈ క్రింది వారు తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడిరి. కార్యదర్శులు కంకణాల కోటేశ్వరరావు సభ్యులు మానికేనేని నారాయణ, పరుచూరి రంగారావు, గుండాల కోటేశ్వరరావు, పి. నరసింహారావు, అన్నె సీతారామయ్య, చింతల సూర్యనారాయణగార్లు మహాసంఘమునుండి జిల్లాసంఘమునకు 12 మంది సభ్యులను ఎన్నుకొనిరి.

(స్వ. వి.)

రాజంపేట కమ్యూనిస్టులపై కేసు

రాజంపేట, జూన్ 20:—

రాజంపేట తాలూకా కమ్యూనిస్టుపార్టీ ఆఫీసు పోదా సంబంధంలో అరెస్టు అయిన శ్రీ పంబం నరసింహారెడ్డి మరి 7 మందిని, రేపాంతు అయిపోయినందున, యీ దినం రాజంపేట సబ్ డివిజనల్ మేజిస్ట్రేటువారి యెదుట హాజరుపరచిరి. వీరిని రాజంపేట సబ్ జైలులో, మరు వుత్తర్వువచ్చువరకు, వుంచునట్లు సబ్ డివిజనల్ మేజిస్ట్రేటుగారు వుత్తర్వు చేసిరి. (వి. వి.)

వేపచారు ఆకు ఆహారమైనది

ధర్మవరం ప్రాంతాన ధాన్యం కరువు ఫలితాలు

(మా విలేఖరులద్దరుండి)

ధర్మవరం, జూన్ 21:—

ఆహారధాన్యములు నేలలు హెచ్చుటయే కాక పైకి మిచ్చినను కొరకక పోవుచుండుటచే పల్లెలవారు వేపచారు ఆకు తినుటకు ప్రారంభించినారు. ఆయాకైనను సమృద్ధిగా దొరకకున్నది. కొంతమంది ముందుగా ఆకును ఎండబెట్టికొని నిలువ చేసికొన్నారని తెలిసినది.

కాలవ రివేరుకు గ్రాంటు

ధర్మవరము, జూన్ 21:—

ఈ తాలూకా న్యాయస్థానాల నెలువుకు వచ్చు కట్టుగాలవ కణుజు తెగి చాలకాలమునుండి నెలువునకు నీరు సమృద్ధిగా రాకున్నది. ఆహారధాన్యములు సమృద్ధిగా పండించేటి సమస్యను దృష్టిలోనుంచుకొని కణుజును సరిచేయించుటకై బాబాపు 26 వేల రూపాయలు శాంక్షను చేసియున్నారు పని ప్రారంభింపబడుచున్నది.

ధర్మవరంలో కాకితాలకు గిరాకి

జూన్, 21:—

ఈ పురమున కాకితములు నోటుపుస్తకములు కొరకుట చాలకష్టము. దొరికినను అమితమైన ధరలున్నవి. కాగా ఇప్పుట బోర్డు హైస్కూలులో అత్యవసరమైనపనికి తప్ప తక్కిన పనులకంటేయు బలపము బలపపు పలక వాడుకొనవచ్చునని హెడ్మాష్టరుగారు విద్యార్థులకు అనుమతి యిచ్చిరి.

గుంటూరు కిరసనాయిలు ఏజంట్ల స్టాకు తనిఖీ

గుంటూరు, జూన్ 21:—

గుంటూరు సబ్ డివిజనల్ ఆఫీసరు శ్రీయుత పాటి డి. విశ్వాశం, పురపాలక సంఘ సభ్యులు, ధైర్యము, కమిషనరు 17 తే సాయంకాలము కిరసనాయిలమ్మే 16 మంది ఏజంట్ల సరకు తనిఖీచేసిరి. ఎక్కువ కిరసనాయిలు తమవద్ద యుంచుకొన్న వారిని గూర్చి జిల్లా కలెక్టరుగారికి తెలియజేయబడెను.

తెనాలి తాలూకాలో ధాన్యం కొనుగోలు

తెనాలి, జూన్ 20:—

తెనాలి తాలూకాలోని వివిధ గ్రామాలలోనున్న ధాన్యం నిల్వను రైతులనుండి వ్యాపారస్తులనుండి పర్చేసింగు ఆఫీసరుగానున్న అసిస్టెంటు కలెక్టరుగారును బస్తా 1 కి రూ 10-4-0 ల చొప్పునకొని మద్రాసు, నిత్తూరు, కడప, వగైరా ప్రదేశములకు ఎగుమతి గావించుటకు ప్రయత్నములు గావించుచున్నారు. నిల్వ బియ్యమునగూడా పైధరనుగానే ఎగుమతి గావించుటకు ప్రయత్నములు జరుగుచున్నవి.

తెనాలిలో చిల్లరకు కరువు

తెనాలి, జూన్ 20:—

తెనాలిలోని అన్ని ప్రాంతములలో చిల్లరకు చాలా కరువుగా నున్నది. రైల్వే స్టేషను, పోస్టాఫీసు వగైరా ప్రదేశములలోగూడా ప్రజలు చిల్లరకై యిక్కట్లు పడుచుండిరి. చిల్లరలేనిది ఆహారపదార్థములకు కొరతలేదు. రైల్వే టిక్కెట్టు, కార్డు, కవర్లు గూడా లభించుటలేదు.

నర్సాపురములో చిల్లరకు ఇబ్బంది

నర్సాపురము, జూన్ 21:—

ఈ గ్రామములో చిల్లర నాణెములకొరకక ప్రజలు నానా యిబ్బంది పడుచున్నారు.

చిల్లర లేని కారణముచే సినీమా, కాఫీ హోటళ్ళు, సోడాకొట్లు తదితర సంస్థల వారు చిల్లరకు బదులుగా ఆయా సంస్థల పేర్లతో కూపన్లు ప్రజలకు యిచ్చుచున్నారు.

నాగండ్లలో త్రిపురనేని ఛాయాపట స్థాపనము

నాగండ్ల, జూన్ 20:—

నాగండ్ల కవిరాజాశ్రమములో నిన్నటి దినమున కవిరాజుగారి శిష్యబృందముచే కవిరాజుగారి ఛాయాపట స్థాపనజరిగెను. ప్రథమ బండిపై మందిరమునుండి కవిరాజుగారి ఛాయాపట మందుంచి పదిజతల రథోత్సవతో సాంఘిక స్వాతంత్ర్య నినాదములతో, వాద్య విశేషములతో, గ్రామములోని వాళ్లు బజారులలో ఊరేగించిరి. శ్రీ గోరాశేని రంగనాయకులుగారు మహాసభ అధ్యక్షత వహించి కవిరాజుగారి ప్రాశస్త్యమును గురించి చెప్పి చిత్రపటము బహిర్గత మొనర్చిరి. (వి. వి.)

గుంటూరుకు పత్తి నిపుణుని రాక

గుంటూరు, జూన్ 21:—

మద్రాసు ప్రభుత్వపు ప్రత్తిపుంజపు శ్రీయుత ఆర్. వి. కృష్ణయ్యరుగారు ఈవారము గుంటూరుకు విచ్చేశారు. వారు పరకాల, నరసరావుపేట, అచ్చంపేట ప్రాంతములయందు ప్రత్తిపుంజపు ప్రదర్శనములు జరిపి ఈ ప్రాంతము లభివృద్ధి జెందినదో పరీక్షించారు. నిన్న సాయంకాలమే గుంటూరు విడిచారు.

ఆంధ్రదేశ వార్తలు

తిరుపతి

జూన్ 20:- ఈ దినము తిరుపతి శ్రీరామకృష్ణ పరమహంస జయంతి కనుక వారు సుమారు 500 మందులకు అన్నదానము చేసిరి. (స్వ. వి.)

బుక్కపట్నం

జూన్ 20:—నిన్న సాయంకాలం బోర్డు పాఠశాల సారస్వతసంఘ మహాసభ జరిగెను. శ్రీ జగదీశచంద్రరాయలు అధ్యక్షతవహించిరి. 'ఆరోగ్యమే మహాభాగ్యము' అను విషయమై ఉపన్యాసము లిచ్చబడెను. (బ. వి.)

పిప్పర

తాడేపల్లిగూడెం, జూన్ 17:—

ఈ గ్రామములో సహకారికము విస్తారముగా వ్యాపించినది. యింకా 25 గురు మంచమూలమీద వున్నారు. స్థానిక హెల్తు యిన్స్పెక్టరు పి. రామలింగేశ్వరరావుగారు తగు శ్రద్ధ తీసుకొనుచున్నారు. (స్వ. వి.)

నర్సాపురం

జూన్ 21:—నిన్న సాయంకాలము గవర్నమెంటు గరల్సు మిడిల్ స్కూలులో శ్రీమతి యం. యస్. లక్ష్మి బి. ఎ. యల్. టి. ప్రధానోపాధ్యాయిని గారి ఆధిపత్యమున స్త్రీల సభ జరిగెను.

ఆ సభయందు శ్రీమతి సీతాలక్ష్మిగారు తదితరులు స్త్రీ విద్యావిధానమును గురించి ఉపన్యసించిరి. (స్వ. వి.)

తెనాలి

జూన్ 20:—తెనాలి తాలూకా హైస్కూలు పూర్వవిద్యార్థిసంఘ కార్యవర్గ సభ్యులు సమావేశమై ఈ క్రిందివారిని అధ్యక్ష కార్యదర్శులుగా యెన్నుకొనిరి. అధ్యక్షులు: శ్రీ సోమయాజుల కాయజరావు బి. ఎ. బి. యల్, ఉపాధ్యక్షులు: శ్రీకాసుమాను సీతారామస్వామి, కార్యదర్శులు: కొండముది రామలింగేశ్వరశర్మ, నందలపాడు వాగీశ్వరరావుగార్లు. (స్వ. వి.)

కక్కపల్లివారిపాలెం

జూన్ 20:—కుక్కపల్లివారిపాలెం గ్రామములో సమావేశమై ఈ క్రింది కార్యవర్గాన్ని యెన్నుకొనిరి:—

అధ్యక్షుడు: కట్టా బుర్రయ్య, కార్యదర్శి: కందిమళ్ల వంకటేశ్వర్లు, సభ్యులు: (1) కందిమళ్ల కోటయ్య, (2) గోకనకొండ రామస్వామి, (3) బోయూరి రాములు, (4) పంపరాల రామకృష్ణయ్య, (5) బొల్లిశెట్టి చంద్రయ్యగార్లు. (బ. వి.)

నంద్యాల

జూన్ 18:— నిరుపెళ్ల తాలూకా చాగలమర్రిస్టేషనకు పెండిన శ్రీ షేక్ అహమ్మదు అను పోలీసు కానిస్టేబులు, కొంగసొత్తును తీసుకొని యుండెనను అగపణ్డై పోలీసువారు అరెస్టుజేసి, చార్జి షీట్టు యుండిరి. అర్జీగట్టు స్టేషనరీ సబ్ మేజిస్ట్రేటుగా రాకేసును విచారించి ముద్దాయి నిర్దోషియని కేసును కొట్టివేసిరి. (స్వ. వి.)

రాజకీయ ఖైదీల విడుదల

భీమవరం, జూన్ 20:—

గత మార్చి నెలలో మహాత్ముని ఉపవాస సందర్భంలో గుంటూరుజిల్లా కొల్లూరులో గాంధీగారి విడుదలకై జరిపిన మీటింగు సందర్భములో శిక్ష విధింపబడిన శ్రీయుతులు బి. సీతారామయ్య, యం. యస్. యస్. రాదుదాసు, కే. యస్. ఆర్. కృష్ణశర్మ గార్లు శిక్షాకాలము పూర్తిఅయినందున గత వారములో అల్లీపురం క్యాంపుజైలునుండి వీరు విడుదల అయిరి. (స్వ. వి.)

తెనాలి, జూన్ 20:—

ఆలీపూరుజైలునుండి రాజకీయఖైదీలు శ్రీ బోయపాటి సీతారామయ్య (కొల్లూరు) శ్రీ నుప్పి నాగదాసు శివరామదాసు శ్రీ జంధ్యాల లక్ష్మీనారాయణ శాస్త్రిగార్లు తమ శిక్షాకాలము పూర్తిజేసికొని వారివారి స్వగృహములకు వచ్చిరి. (స్వ. వి.)

తిరుపతి, జూన్ 20:—

తిరుపతి పట్టణకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వి. శంకరయ్యగారు మొన్నటిదినము అలిపురం జెయిలునుండి తమ శిక్షణకాలము పూర్తికాకమునుపే దేహారోగ్యము సరిలేని కారణమున విడుదలైరి. (స్వ. వి.)

పెరోలుపై విడుదల

తెనాలి, జూన్ 20:—

గుంటూరు జాగర్లమూడి గ్రామవాస్తవ్యులు శ్రీ చింతలసేని భావయ్యచౌదరిగారు రాయలేలూరు జైలులో డిసిప్లినుగా నుండి 15 రోజులు పెరోలుపై విడుదల గావబడి వారి స్వగ్రామమునకు చేరిరి. (స్వ. వి.)

బంగారు వెండి ధరలు

బెజ్జవుడి, జూన్ 23:—		1-0 కం.
పవరను 1-8	(టోకు ధర)	58-8-0
పవరను 1-8	(చిల్లర ధర)	59-0-0
పెట్టా బంగారు	(తులం)	82-8-0
గోల్డు మూసా తులము 1-8		81-0-0
సీమ వెండి తులము 100-8	(రెడి)	126-4-0
వెండి తులం	1-8	1-5 0

మదరాసు ధరలు

పేరుసెనగ

మద్రాసు, జూన్ 23:—

(531 పౌ॥ కా॥ 1-8 ఎక్సు కోస్తాగిడ్డంగులు)

కొత్తరకం మిషిన్ పప్పు	ఆఫీసురకం	
,, ,, ,,	85-12-0	87-8-0

పేరుసెనగనూనె (ఇంగ్లీషుకొండి 500 పౌనులు గలది 1-8 చెక్కురకం స్టాకులేదు

ఎక్స్ పెల్లర్	168-0-0	170-0-0

కొబ్బరియనూనె 38 పౌనులు గల డబ్బా 1-8 17-4-9

ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సు పెల్లరు నర్ ఇంగ్లీషు కొండి 500 పౌనులు గలది 1-వ రకం 215-0-0

చక్కెర

కాన్పూరు	42-9-3	44-15-9

స్వదేశి మిల్లు నూలు

మద్రాసు, జూన్ 23:—

జపాను పట్టువలె కనబడునూలు

(5 పౌనుల కట్ట)	రు. అ.	పై.
64/2 నిప్పాన్ చలవరకం	47-0-0	
జపాను రెయాన్ నూలు (సింగిలు)		
(10 పౌనుల కట్ట)	150	(ఏ) స్టాకులేదు
(150 నెం. 1) బోతి		,,
2/150 స్టార్ ఎలిఫెంటు (10 పౌనులు)		
జపాను రెయాన్ నూలు		స్టాకులేదు
సుధారమిల్లు నూలు 20" నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు	24-8-0	
40 నెం. (5పౌ॥కట్ట) బూడిదరంగు	16-4-0	
60 నెం (5పౌనులు) బూడిదరంగు		స్టాకులేదు
80 నెం (5 పౌనులు)	46-0-0	
(రోయంబత్తూరు మిల్లునూలు)		
మదరాసు ధరలు		
20 కొచ్చిన్ (10 పౌ॥ కట్ట)	23-8-0	
20½ కంబోడియా (10 పౌ॥ కట్ట)	23-8-0	
40 నెం కామధేను (10 పౌ)	31-12-0	
40 నెం కొచిన్ (10 పౌను)		స్టాకులేదు
60 నెం పయనీరు (5 పౌ)	32-0-0	
60 నెం కొత్తారి	31-0-0	
60 నెం గనలక్ష్మి (5 పౌ)		స్టాకులేదు
60 ఎస్. నెం కొచ్చి (5 పౌ)		,,
80 నెం. పయనీరు (5 పౌనులు)		,,
80 నెం.	52-0-0	
100 నెం. పయనీరు		స్టాకులేదు
,, ,, ఇతర రకాలు	70-0-0	
28 నెం (10 పౌ)	27-0-0	
30 నెం ,,	28-8-0	
32 నెం ,,	29-8-0	

విదేశధరలు

లండను వెండి బంగారు

	లండను, జూన్ 22:—	
	కడపటి ధర	నేటిధర
వెండి వోజరు	28-1/2	28-1/2
వాయిదా	28-1/2	28-1/2
కొన్ను బార్ బంగారు పౌ.	8-8-0	8-8-0

లండన్ సత్తులేకులు

	లండను, జూన్ 22:—	
	పనుకటి ధర	నేటిధర
ఇంగ్లీషు సత్తులేకులు (ఇంగాట్సు)		
,, ,, పౌ	261¾	261¾
తులాంచేసిన డోరియూ లేకులు (యఫ్. ఒ. బి. బొంబాయి) పౌ	25⅞	25⅞

అదిశెనూనె లండన్ మార్కెటు

అదిశెనూనె (చమురుమాత్రం) లండన్ (హండ్రెడ్ వెయిటు)	46/6	46/6

కృష్ణాజిల్లా గ్రంథాలయ శిక్షణ తరగతులు

బందరు, జూన్ 21:—

యిటీవల కృష్ణాజిల్లా గ్రంథాలయ సంఘమువారిచే గ్రంథాలయ శిక్షణ తరగతులు మాతీరు గ్రామములోని శ్రీ బాలసరస్వతీ గ్రంథాలయములో జరిపిన సందర్భమున ఆ శిక్షణలో ఉత్తీర్ణులైన ఈ దిగువవారికి బహుమతుల నిచ్చుటకు నేర్పాటుచేయబడినది. ఈ శిక్షణలో ప్రథమముగా ఉత్తీర్ణులైనవారికి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంఘాధ్యక్షులైన శ్రీ తేళుమళ్ల రామచంద్రరావుగారు తమ తండ్రిగారైన కీ॥ శే॥ శ్రీ రాజగోపాలరావుగారి పేరను ప్రత్యేక బహుమతి నిచ్చుటకు ఏర్పాటు చేయబడినదట! అను శిక్షణ పొందినవారికందరికి బహుమతుల నిచ్చుటకు ఏర్పాట్లు జరుగుచున్నట్లు జిల్లా గ్రంథాలయ సంఘమువారు తెలియజేశారు.

ఉత్తీర్ణులైనవారు:— శ్రీయుతులు (1) సుబ్బరాజు కంగారావు, (ప్రథమముగా ఉత్తీర్ణులైనవారు) (2) జాలిపర్తి సీతారామారావు, (3) అంబటి కుటుంబరావు, (4) మాదేటి వెంకటరామ కృష్ణమోహనరావు, (5) పోపూరి సుబ్రహ్మణ్యం, (6) నిడుమోలు సత్యనారాయణ, (7) ఏడెళ్ల వెంకటేశ్వరరావు, (8) గొట్టిపాటి పూర్ణచంద్రరావు, (9) బొడ్డపాటి మాధవరావుగార్లు. (స్వ. వి.)

లక్షలకొలది జనులకు ఉపయోగపడుచున్నది

మెకన్సిన్ మేనేజరు, మద్రాసు. "నేను యీ కంపెనీ వైద్యశాలకనజల్లి పేరికి లభించిన పేలకొలది యోగ్యతాపత్రములను చూచితిని" మాకిమ్ ఎం. ఏ. రజికి కరాచి. "అనేక వ్యాధి గ్రస్థులు ఈ మందును ఉపయోగించుటచే గుణముగలిగినది" వైద్యపండిత ఎ. డి. శర ప్యాట్ పురివ్. "దీనికి సరియైనమందు లోకములో చేరలేదు." "మాకిమ్ ఎ.ఎచ్. కాన్ జిహంగిర్ బాబ్" ఆశ్చర్యము గలిగించు గుణము ఈమందులో యున్నది.

గ్యారంటీ:

ఈ మందుచే మీకు గుణము గలుగనిచో మందు ధరను మీకు వాపసు చేసెదను. పేలకొలది డాక్టరులు దీనిని శిఫారసుచేయుచున్నారు.

నేను నేటివ్ డాక్టరునుగాను, ఆంగ్లేయుడైద్యుడినుగాను, పెదునపెతలచే రాత్రులయందు యింద్రియ స్కలనమై శుక్రపుష్పస్వప్నములు పోగొట్టుకొనుస్థితికి వచ్చితిని. రహస్యముగ పేలకొలది డాక్టరులవద్ద చికిత్స పొందియు గుణములేకపోయెను. అదృష్టవశాత్తుగ పెషావరులో ఒక మహాత్ముని దర్శించు భాగ్యము నాకు గలిగినది. నేను అతనికి నా జేహస్థితి పూర్తిగా, వివరముగా తెలిపితిని. ఆ మహాత్ముడు నాయందు కనికరించి, సేవించుటకు ఒక మందునను, పైపూతకు ఒక మందునను తయారుచేయు పద్ధతిని చెప్పిరి. నేను అట్లేచేసి ఉపయోగించుటకు మొదలుపెట్టితిని.

7-వ దినమే నాయందు క్రొత్త యౌవనము గలిగెను. కొన్ని మోతాదులను సేవించిన వెంటనే యింద్రియస్కలనము నిలిచెను. 21 దినములు మందు సేవించితిని. దినమునకు 4 కేరులపాలు తీర్థము చేసుకొనశక్తి కలిగెను. కండ్లలో ప్రకాశమును సుఖమునందు వర్ధిల్లు గలిగెను. బలము, వీర్యశక్తి పొందినాను. జనుల మేలు కొరకు నే నీప్రకటనచేస్తాను. పుంసత్వమును గోలుపోయి, పేలకొలది రూపాయలు ఖర్చుచేసి, గుణముపొందనివారీ యౌషధమును సేవించిన తప్పక గుణము గలుగును. దీనిధర చాల తక్కువ. విదేశీయ అర్థరులతో అడ్వాన్సు పంపవలెను. జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

ప్రశంసాలేఖ

కర్నెల్ బి. హెచ్. భార్డా ఐ.ఎం.ఎస్. శాకాఘాట్, (ఆస్థాన).

యిట్లా వ్రాశారు:—

సంసారసుఖం అనుభవింపలేని వారికి నేను దీనిని శిఫార్సు చేయుచున్నాను. ఈ యౌషధాలు మానవ శరీరంమీద విద్యుచ్ఛక్తివలె అద్భుతంగా పనిచేయును. నేను యెన్నో విదేశ యౌషధాలను నా రోగులకు నాడాను. కాని ప్రయోజనం లేకపోయింది. నా కసలు ఇండియాలో తయారు చేయబడిన యౌషధాలపై నమ్మకమే లేదు. కానీ ఈ మందులు మాత్రం నమ్మకం పుట్టించినవి.

యౌవ్వనమిచ్చు మాత్రలు 21 దినములకు రు. 3/8/- పైపూతకు ఉపయోగించు తైలము రు. 4/-

వివరములకు, Manager,

DARUL-SHAFA GOLIAN (REGD.) A. P. M. BATALA, N. W. R. PUNJAB.

దరుల్ - షాఫా గాలియన్ (రజిష్టర్డు) ఎ. పి. యం., బాటాల, పంజాబు.

ఉచితము

నెలకు రూ. 775/-లు గణించుకోండి

నెలకు రూ. 775/-లు గణించుకోవాలని కుతూహలం వుంటే, మా రియల్ ఫ్రెంచిగోల్డు ఏజన్సీని సంపాదించుకొనండి. 5 తులాల ఫ్రెంచిగోల్డు ఒకజత ఫాన్సీగా జులు, ఒకజత నెవిపోసులు, కొత్తమాస్టరు ఉంగరాలు రెండు శాంపిలుగా పంపబడును. ఉచితం:—అచరకాలు, ఏజన్సీకరణలు కల కళ్యాలలాగు ఉచితం. నేటే వ్రాసుకొనండి. A(2-85)

THE ALLIED TRADERS, (A. P.) P. B. 251, Lahore.

మా ఫ్రెంచి ఆర్టు ఫోటోలు చూచినగాని మీరు ఆధునిక పురుషులు కాలేరు

జత 100 రూ. 20/-లు.
20 రూ. 5/-లు.

పోస్టేజి, ప్యాకింగులకు రు 0-8-0 ల స్టాంపులు పంపిన శాంపిలు పంపబడును.

F-1(2-85)

FEDERAL INDUSTRIES, P. B. 330, Lahore.



కొన్నిరకాల టీలు నుంచి రుచినికలిగి వుంటివి కాని రసప్రవాహాన్ని యిచ్చునవి మరొక్కటి మీకు పరిచయకం. అనుభవిస్తే మైన ఒకమాటకల్ల నిద్రాణి టీ. అనుభవంతో ఆదరిని యెక్కువ ఖర్చుపెట్టుము.—వెంటనే ప్రయత్నించుడు.

త్వరలోనే కలకత్తా, బొంబాయి, ఢిల్లీ, రంగూన్, కొలంబోలలో బ్రాంచీలు స్థాపింపబడును.

మీకు దగ్గరలోనున్న మందులవారి దగ్గరకు వెళ్లి అడగండి.

నరసూన్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ

ప్రొప్రైటరు: మదరాసు : సేలం.

MRTK.12

మీరు అధికపంట కోరిన తగిన ఎరువులు అవసరము

వేరుశెనగపిండి, ఆముదపుపిండి (అన్నిరకములు) ఎముకల పొడి మావద్ద దొరకును.

కొట్రగడ్డ బ్రదర్సు, బెజవాడ.

Tel: "KATBROS" Bezwada.



గవర్నమెంటు ఇన్ డస్ట్రియల్ అండ్ పెస్టింగ్ లేబరేటరీ

మల్లేశ్వరం పోస్టు- బెంగుళూరు

మద్రాసు రాజధానికి ఏజంట్లు:—

మెసర్సు బెస్టు అండ్ కో, లిమిటెడ్, పోస్టుబాక్సు నెం. 63, మద్రాసు.

మదరాసు రేడియో

(24-6-1943 గురువారము)

మదరాసు 1. 211 మీటర్లు. ఉదయం: 7-30 గం. స్వాగతం. 7-40 గం. కిరాణా సరుకులు. 7-50 గం. తమిళమున వార్తలు. 8-0 గం. కిరాణా సరుకులు. 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-30 గం. టి. కే రామమూర్తి (ఫిడేలు) 9-0 గం. ముగింపు

మధ్యాహ్నం: 1-0 గం. టి. కే. రామమూర్తి (ఫిడేలు) 1-30 గం ఆంగ్లమున వార్తలు. 1-40 గం. కిరాణా సరుకులు. 2-0 గం తమిళమున వార్తలు. 2-5 గం. కిరాణా సరుకులు. 2-10 గం. వి. యస్. అంకమ్మ (గాత్రం) 2-30 గం. విద్యావిషయాలు (తమిళం) 3-0 గం. కిరాణా సరుకులు. 3-30 గం. ముగింపు.

సాయంకాలం: 4-30 గం. టి. సారథాయికి (గాత్రం) 5-0 గం. కిరాణా సరుకులు 5-30 గం. ఏ. వి. ఆర్. విద్వాంసుడు (వీణ) 5-45 గం. కె. కృష్ణమూర్తి (గాత్రం) 6-15 గం. కిరాణా సరుకులు 6-30 గం ఆంగ్లమున వార్తలు. 6-40 గం వాణిజ్య వార్తలు. 6-45 గం. జాత్రపమ్మోళనం. 7-0 గం. యుద్ధప్రసంగం గూర్చి తమిళప్రసంగం 7-10 గం. టి. సారథాయికి (గాత్రం) 7-35 గం. తమిళమున వార్తలు. 7-45 గం. పుస్తకపరిచయం (తెలుగు) 8-0 గం. కె. కృష్ణమూర్తి (గాత్రం) 8-30 గం. లయచిత్రం 8-45 గం. యస్. బాలసుబ్రహ్మణ్యం (సితార్) 9-15 గం. స్థానిక ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. వి. బి. సి. వార్తలు. 9-45 గం. ఇంగ్లీషు నాటకం. 10-15 గం. కిరాణా సరుకులు. 10-30 గం. ముగింపు.

మదరాసు 2. 48.78; 41.27 మీటర్లు. ఉదయం: 7-30 గం. నుండి 7-40 గం. వరకు మదరాసు 1 లో వలె. 7-40 గం. తెలుగులో వార్తలు. 7-50 గం. కిరాణా సరుకులు. 8-0 గం. నుండి 9-0 గం. వరకు మదరాసు 1 లో వలె. 9-0 గం. ముగింపు.

మధ్యాహ్నం: 1-0 గం. నుండి 2 గం వరకు మదరాసు 1 లో వలె. 2-0 గం. కిరాణా సరుకులు. 2-5 గం. తెలుగులో వార్తలు. 2-10 గం. నుండి 3-30 గం. వరకు మదరాసు 1 లో వలె. 3-30 గం. ముగింపు.

సాయంత్రం: 4-30 గం. నుండి 5-30 గం. వరకు మదరాసు 1 లో వలె. 5-30 గం. గానలహరి. 5-45 గం. నుండి 6-15 గం. వరకు మదరాసు 1 లో వలె. 6-15 గం. మళయాళంలో వార్తలు. 6-22 గం. కన్నడమున వార్తలు. 6-30 గం. నుండి 7-0 గం. వరకు మదరాసు 1 లో వలె. 7-0 గం. యుద్ధవిమర్శ (తెలుగు) 7-10 గం. గ్రామీయులకై ప్రసారం (తెలుగు) 7-45 గం. నుండి 9-20 గం. వరకు మదరాసు 1 లో వలె. 9-20 గం. విరామం. 9-30 గం. కిరాణా సరుకులు. 9-45 గం. నుండి 10-30 గం. వరకు మదరాసు 1 లో వలె. 10-30 గం. ముగింపు.

(25-6-1943 శుక్రవారం)

మదరాసు 1. 211 మీటర్లు. ఉదయం: 7-30 గం. స్వాగతం 7-40 గం కిరాణా సరుకులు. 7-50 గం. తమిళమున వార్తలు. 8-0 గం. కిరాణా సరుకులు. 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-30 గం. వి. యస్. లక్ష్మీనారాయణన్ (గాత్రం) 9-0 గం. ముగింపు.

మధ్యాహ్నం: 1-0 గం. రేడియో మహిళామండలి. 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-40 గం. కిరాణా సరుకులు. 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. కిరాణా సరుకులు. 2-10 గం. వి. యస్. లక్ష్మీనారాయణన్ (గాత్రం) 2-30 గం. విద్యావిషయాలు. 3-0 గం. కిరాణా సరుకులు. 3-30 గం. ముగింపు.

సాయం: 4-30 గం. వి. ఆర్. చంద్ర (గాత్రం) 5-0 గం. కిరాణా సరుకులు, 5-30 గం. వి. నారస్వామి అయ్యంగారు (వీణ) 6-15 గం. కిరాణా సరుకులు. 6-30 గం. ఆంగ్లమున వార్తలు. 6-40 గం. వాణిజ్య వార్తలు. 6-45 గం. జాత్రపమ్మోళనం. 7-0 గం. వి. బి. రాజు (గాత్రం) 7-10 గం. వి. రాజలక్ష్మి హేమలత (గాత్రం) 7-35 గం. తమిళమున వార్తలు. 7-45 గం. తమిళమున ప్రసంగం. 8-0 గం. వి. నారస్వామి అయ్యంగారు (వీణ) 8-30 గం. తత్వమయమున ప్రకటించే కార్యక్రమం. 8-45 గం. సంపాదకుని జీవితంగూర్చి తమిళ నాటకం. 9-0 గం. రాజం పుష్పవనం కిరాణా సరుకులు. 9-15 గం. స్థానిక ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం ప్రపంచ వ్యవహారాలు గూర్చి ప్రసంగం 10-0 గం. నుండి 10-30 గం. వరకు మదరాసు 2 లో వలె. 10-30 గం. ముగింపు.

మదరాసు 2. 48.78; 41.27 మీటర్లు. ఉదయం: 7-30 గం. నుండి 7-40 గం. మదరాసు 1 లో వలె. 7-40 గం. తెలుగులో వార్తలు. 7-50 గం కిరాణా సరుకులు. 8-0 గం. నుండి 9-0 గం. వరకు మదరాసు 1 లో వలె. 9-0 గం. ముగింపు.

మధ్యా: 1-0 గం నుండి 2.0 గం వరకు మదరాసు 1 లో వలె. 2-0 గం. కిరాణా సరుకులు. 2-5 గం. తెలుగులో వార్తలు. 2-10 గం. నుండి 3-30 గం. వరకు మదరాసు 1 లో వలె. 3-30 గం. ముగింపు.

సాయం: 4-30 గం. నుండి 6-15 గం. వరకు మదరాసు 1 లో వలె. 6-15 గం. మళయాళంలో వార్తలు. 6-22 గం. కన్నడమున వార్తలు. 6-30 గం. నుండి 7-0 గం వరకు మదరాసు 1 లో వలె. 7-0 గం. యుద్ధవిమర్శ (తెలుగు) 7-10 గం. గ్రామీయులకై కార్యక్రమం (తెలుగు) 7-45 గం. నుండి 9-20 గం. వరకు మదరాసు 1 లో వలె. 9-20 గం. విరామం. 9-30 గం. కిరాణా సరుకులు. 10-0 గం. వి. ఆర్. చంద్ర (గాత్రం) 10-30 గం. ముగింపు.

ఇండియా మీదకు జపాను దండెత్తదు

లండను టైమ్సు మిలిటరి విలేఖరి అభిప్రాయం

లండను, జూను 22:— లండను టైమ్సు పత్రికయొక్క సైనిక వ్యవహార విలేఖరియగు కాప్టెను లిడెలు హార్టుగారు లండనులో జరిగిన రాయలు ఎంపైరు సొసైటీ సభలో ఉపన్యసించుచు నేడు ఇట్లు చెప్పిరి.

పసిఫిక్కు రంగ యుద్ధములో ముమ్మరంగా మనము బర్మా-చైనాలోద్దును వశపరచుకొని తెరువవలెను.

రంగూను ఆక్రమించి రంగూనువీధుగా ఆలోద్దును స్వాధీనం చేసుకోవాలి. అందుకొరకై మన యుద్ధనౌకలను హెచ్చుగా ప్రయోగించవలసి యుంటుంది. నౌకలను ఎక్కువగా యీ దండయాత్రలో ఉపయోగించాలి. దీనితోబాటు మరికొంత మెట్ట యుద్ధం నీటియుద్ధంకూడా జరగాలి.

అటు యూరోపుఖండంలో సాగింపబడే దండయాత్రతో సరిసమానంగా ఏకకాలమందే ఇక్కడ ఆసియా ఖండంలోని యుద్ధయాత్ర యావత్తూ మొదటినుండి చివరవరకు సాగింపబడుట సాధ్యంకాదు. మిత్రమండలికి చాలా గొప్ప అండగానున్న రాజ్యం రష్యారాజ్యం.

జపానుకు కేవలం విమానబలంవల్ల నే మనము జయిస్తామనే మాట నేను నమ్మను. అమెరికాయొక్కయు బ్రిటనుయొక్కయు యావత్తు నౌకాబలాన్ని వినియోగింపగల్గినప్పుడు కొన్ని అద్భుతమైన మహత్కార్యములు జరుగగలవు. కొత్త ఆయుధములు, మిత్రమండలియొక్క పరస్పర సహకారములో కొత్త పద్ధతులు అవలంబింపబడును.

ఇండియామీద జపానువారు దండయాత్రను సాగించుటకు సమర్థులుకారు కాని, కలకత్తామీదకు జపానువిమానాలు వచ్చి బాంబులు వేయగలవు. అందుకు కావలసిన కట్టుదిట్టమును ఏర్పాటులను చేసికొని జపానువారు అపనిచేయగల్గితే, అందువల్లనే ఎక్కువ ప్రమాదం కలుగగలదు. జపానువారు విమానాలను, నావలను నిర్మిస్తూ సేయున్నారు.

చైనా యుద్ధం:

కిట్యాంగుకు తూర్పుగా తీవ్రయుద్ధము

చుంకింగు, జూను 22:— ఘూపే పరగణాలోని ఫానీపట్టణమునకు 40 మైళ్లు దక్షిణంగా ఉన్న ఊచికో అను పట్టణముమీదకు చైనాసేనలు పోవుచున్నవి. ఆ పట్టణమునకు వాయవ్యంగా ఉన్న ముఖ్యమైన ఆయుధప్రదేశాలను చైనాసేనలు ఆక్రమించెను. ఇప్పుడు చైనాసేనలు ఊచికోపట్టణముయొక్క చెలు పలమున్న దుర్గశ్రేణులను చొచ్చుకొని ముందుకు పోవుచున్నవి. ఇచట జరిగిన పోరాటంలో 200 మంది జపానుసైనికులు నష్టమైరి.

క్వాంటంగు పరగణా తూర్పుభాగంలో స్వాటో నగరానికి వాయవ్యంగా ఉన్న కిట్యాంగుకు తూర్పు వైపున చైనాసేనలున్నూ, జపానుసేనలున్నూ తీవ్రంగా పోరాడుచున్నవి.

చాంకైషేకుకు రూజ్వెల్టుగారి అభినందనములు

వాషింగ్టను, జూను 22:— మిత్రరాజ్యాల సాహచర్యోత్సవదినమున అమెరికా సంయుక్త రాష్ట్రములకు చాంకైషేకుగారు అభినందన సందేశమును పంపియుండిరి. అందుకు ప్రత్యుత్తరంగా చాంకైషేకుగారికి రూజువెల్టుగారు యీ క్రింది సందేశమును పంపిరి.

'మీ నాయకత్వమున ఇటీవల చైనాసేనలు సాధించిన గొప్ప విజయములవల్ల గుర్తార్హులైన శత్రువులను సుస్థిరధైర్యంతో ఎదిరించుచున్న చైనా ప్రజల యెడల నాకు గల గౌరవ భావము హెచ్చుచున్నది.'

ఉచితము

బంగారం ప్రియంకావటంవల్ల లాహోరు ఫాన్సీ న్యూగోల్డు వర్కునవారు, తమచే తయారుచేయబడిన ఫ్యాన్సీ న్యూగోల్డు ఆభరణాలను తయారుచేసే ప్రజల కోరికను యీజేర్చిరి. అందుకని ప్రతి సామాన్యమనిషి వివాహాది శుభకార్యాలకు అసలు బంగారంతో అన్నివిధాలా కూడ తులతూగు యీ ఆభరణాలను ధరించి, ఆడంబరంగా నుండవచ్చును. వెలకు రు. 50 మొదలు రు. 200 వైన, ప్రతిపట్టణాలలోను ఏజెంట్లు కావలెను. ఒకజత గాజులు, ఒకజత కమ్మలు, రెండు ఉంగరాలు, ఒక తాయిత్తు, రు. 6 పంపితే జాంపిన్నగా పంపబడును. నచ్చనిచో డబ్బు వాపసు చేయబడును. ఏజన్సీ మరతులు, క్యాటలాగు ఉచితము. 4 (2-80)

FANCY NEW GOLD WORKS,
Post Box 282, (A. P, M) Lahore.

టర్కీ భూకంపం

నష్టముల వివరాలు

లండను, జూను 22:— ఆదివారంరాత్రి భూకంపంవల్ల పాడైన అడాబజారు అనే పట్టణం అనేక విమానాలు కడు ఉగ్రముగా బాంబుచేస్తే ఏలాగు ధ్వంసమగునో ఆ రీతిని ధ్వంసమై యుండెనని బర్మాను రేడియో యీదినం దెలిపెను. ఆ సాయంత్రం ఆక్కడ పెద్దగాలి వీచి పెద్దవర్షం కురిసెను. వాతావర్తుగా పెద్దధ్వని వినబడెను. అదిపిడుగు ధ్వనిని అయియుండునని ఎంచబడెను. కాని వెంటనే యిండ్లు కూలిపోవ సాగెను. కొన్ని క్షణములలో ముఖ్యవీధులు బజారు వీధులన్ని శిథిలమైపోయెను. ఒకయిల్లు కూడా యుండలేదు.

ఇప్పటికి 1304 శవాలు టర్కీపట్టణమగు అడాబజారులో లెక్కింపబడెనని తెలిసెను. ఇంకా అనేక శవాలు మన్నులో నున్నవి.

మరొక పట్టణంకూడా ధ్వంసమయ్యెను

ఇస్తాన్బులు, జూను 22:— భూకంపంవల్ల హెండెల్ అను మరొక చిన్నపట్టణం కూడా పూర్తిగా నాశమైనదని యిక్కడ సమాచారం తెలిసినది. అడాబజారు ప్రాంతమంతా నిర్జనముగా నున్నది ప్రజలందరు పరిసర పొలాలలోను గుడారాలలోను నివసిస్తున్నారు.

వెనుక 1933 సంవత్సరంలో జరిగిన భూకంపంకంటె యిపుడు సంభవించిన భూకంపం రెండింతలు అత్యంత ఉగ్రముగా నుండెను. వెనుక 1933 సం॥లో 40 వేలమంది చనిపోయియుండిరి. ఇపుడు పట్టణం ముప్పాతికి భాగం నాశమయ్యెను.

అన్ని ప్రభుత్వ భవనాలు నేల మట్టమయ్యెను. గాయపడ్డవారి సంఖ్య 900 అని యింతవరకు తేలెను. 1304 శవాలు దొరికెను. ఇంకా చాలామంది చనిపోయి యుందురని ఎంచబడుచున్నది. గాయపడ్డవారికి చికిత్స నొసగుటకు వారిని ఇస్తాన్బులుకు పంపిరి. శివాస్ రాష్ట్రంలోకూడా భూకంపం సంభవించెనని యిటీవల అందినవార్తలు దెలిపెను.

టర్కీమంత్రి దెలిపిన వివరాలు

అడాబజారులో ఆదివారం సంభవించిన భూకంపం మూలమున 285 జనులు చనిపోయినట్లును 208 గాయపడ్డట్లును టర్కీ పార్లమెంటులో యీదినం దేశీయమంత్రి డాక్టరు పెకర్ గారు ప్రకటించిరని అంకారా రేడియో దెలిపెను. ప్రభుత్వ భవనాలు పూర్తిగా నాశమయ్యెను.

చైనాలో భూకంపం

చుంకింగ్, జూను 22:— చైనాలో తూర్పు షేవాన్ రాష్ట్రంలో నెంగ్రూయందు నిన్న రాత్రి 1 గం తరువాత 2 మారులు భూమి కదిలినట్లు యిక్కడ ఈదినం ప్రకటింపబడెను.

బొంబయిలో మోటారు దొంగతనము

ఒకనెల గడచినపిమ్మట దొరకుట

బొంబాయి, జూను 22:— బొంబాయిలో మార్నలు సన్నకొండెనీ మేనేజరు ఎస్. ఎం. హారిసనుగారు కిందటి మేనెలలో తన మోటారుకారును యచటి క్లబ్బువద్దవుంచి క్లబ్బులోకి వెళ్లెను. హారిసనుగారు మళ్లీ వచ్చి చూస్తే కారు కనబడలేదు. హారిసనుగారు వెంటనే పోలీసువారికి తెలియజేశారు. కాని కారు జాడ యేమిన్నీ తెలియదు. ఇంక అది దొరకదనుకొని హారిసనుగారు మరియొక కారును కొన్నారు.

నిన్న మధ్యాహ్నం హారిసనుగారు యీ కొత్తకారులో మింటురోడు గుండా వెళుతూవుండగా రిజర్వుబ్యాంకివద్ద హారిసనుగారి పాతకారు కనబడ్డది. దానిని హారిసనుగారు గుర్తించలేదుగాని వారి చాపనరు గుర్తించాడు. ఆకారు అక్కడ నిలచివుంది. దానిలో డ్రైవరు కూర్చునే స్థలంలో ఒక లావుపాటి భారతీయుడు కూర్చునివున్నాడు. అతడు ఇండియను ఎయిరుఫోర్సు సార్జెంటు ధరించే యూనిఫారమును ధరించివున్నాడు. హారిసనుగారి రతనివద్దకు వెళ్లి భుజంమీదతట్టి యీకారు నాది. నీవు నాతో పోలీసుస్టేషనుకు రావాలి అని ఆత్రతతో చెప్పారు. ఆ దొంగసార్జెంటు హారిసనుగారిని గంటేసి తాను కూర్చున్నకారును నడిపించడానికి యంత్రం తిప్పాడు. హారిసనుగారి డ్రైవరు ఆ కారు ఫుటుబోర్డుమీదకు దుముకి దాని యింజనును నిలిపివేశాడు. ఈ గడబిడలో దొంగసార్జెంటు తప్పించుకొని పోయినాడు. తరువాత హారిసనుగారున్ను డ్రైవరున్ను కారులోకి జిల్లిచూశారు. దానిలో పశ్చిమ నాళాల రివాల్వరు, ఒక సానాఫు సెర్వీసు రైఫులు, వీటికి రెంటికిన్ని కావలసిన విస్తారమైన మందుగుండు సామాను, రక్తపు మరకలు గల ఒక ఖాయి జాకు, ఒక పోరే పిస్తోలు కొన్నిలోడెడు స్టిర్సు మొదలైనవి కనబడ్డాయి. వారు తమ కారును కొలాబా పోలీసుస్టేషనుకు తీసుకొని వెళ్లారు.

అక్కడ పోలీసు అధికారులు మళ్లీ దానిని పూర్తిగా పరీక్ష చేశారు. దాని సీట్ల అడుగున కొన్ని అమాయకరమైన ఆయుధాలను దాచివుంచారు. వాటిని కూడా పోలీసువారు స్వాధీనపరచుకున్నారు. సెర్వీసు రిజిస్ట్రేషను లాగుకొనబడేందుకు దానిమీదవున్న మొదటినంబరు ప్లేటును మార్చడానికి కూడా ప్రయత్నం జరిగినట్లు స్పష్టమయింది. పోలీసువారు వాకబు చేస్తున్నారు.

మాల్టాలో రాజుగారి పర్యటనము

భారతసైన్య పరిశీలనము

వాలెట్టా, జూను 22:— మాల్టాకు జార్జి చక్రవర్తిగారు వచ్చుచున్నారనే వార్త ప్రాతఃకాలం 5 గంటలకు శీఘ్రవిస్తరణయంత్రము ద్వారా వెల్లడి చేయబడెను. మాల్టాదీవిలోని పట్టణముల లోనుపల్లెలలోను యీవార్త మారుమ్రోగెను. అరోరా అను నామవాచక రాజుగారువచ్చిరి. మాల్టాగవర్నరైన ఫీల్డుమార్షలు గోర్టుప్రభువుగారు రాజుగారికి ఎదురేగి స్వాగతి మొసంగిరి. ఫాదిరీగుళ్లలోని చిరుగంటలన్నియు మ్రోగింపబడెను. మాల్టాదీవిలో రాజుగారు పర్యటనం చేయుచున్నప్పుడు అనటి ప్రజలందరూ ఉత్సాహభరితులై దారి పొడుగునను చేరి పూవులవర్షం వారి మోటారు కారుమీద కురిపించిరి. మోటారుకారులో రాజుగారున్ను గోర్టుప్రభువున్ను శోభాసీనులై యుండిరి.

అనేక పర్యాయములు విధివిరామం లేకుండా జరిగిన శత్రువిమానదాడులవల్ల మాల్టాదీవిలోని భవనము అనేకముల శిథిలములై యుండెను. ఆ శిథిలభవనములను రాజుగారు సందర్శించిరి. అన్నింటికన్న ఎక్కువగా బాంబులవల్ల పాడైన ఒకవిమానాశ్రయమును రాజుగారు సాయంకాలం చూచిరి. సాయంకాలం వెడ్డాలాకు రాజుగారు తిరిగిపోవుచుండినప్పుడు విమానదాడి హెచ్చరిక చేయబడెను. శత్రువిమానాలు వచ్చెను. రాజుగారి వెంట పైనఆకాశంలో అంగరక్షగా కొన్ని విమానములు ఎగురుచుండెను. ఆవిమానములు ఒక శత్రువిమానమును పడగొట్టెను.

రాజుగారు ఎక్కివచ్చిన అరోరా అనే క్రూయిజరునకు వెంట కొన్ని డిస్ట్రాయరు నావలుకూడా కలవు. కొన్ని పోరాటవిమానములుకూడా పైన ఎగురుచుండెను.

వాలెట్టా మందిరంలో

వాలెట్టా రాజమందిరంలో మాల్టా ప్రభుత్వవర్గ సభ్యులను న్యాయమూర్తులను రాజుగారు కలిసికొనిరి. న్యాయమూర్తులతో మాట్లాడిరి. సెంట్లియూవద్ద ఒక ఫాదిరీగుడి (బాంబులవల్ల శిథిలమైయున్నదానిని) చూచి లోనికివెళ్లిరి. ఆ ఫాదిరీగుడి యాజకుడు రాజుగారికి స్వాగతమిచ్చెను.

రాజుగారు మాల్టాకు 16 సం॥ల క్రిందట 1927 సం॥లో వచ్చియుండిరి. తిరిగి నేటికి వచ్చిరి.

మాల్టా ప్రధాన న్యాయమూర్తి యగు సర్ జార్జి బోర్డుగారికిన్ని విమానదళాధిపతి యగు సర్ కాథుపార్కుగారికిన్ని రాజుగారు "సైటు" బిరుదమును, (యోధి బిరుదమును) ఇచ్చిరి. వైకంటు గోర్డుప్రభువుకు ఫీల్డు మార్షలు దండమును సమర్పించిరి.

భారతీయ సైన్యాన్ని సందర్శించుట

ఇచటి రాయలు ఇండియను డివిజను సేనను రాజుగారు పరిశీలించి చూచి మదరాసు సాపర్లు, బెంగాలు సాపర్లు, బొంబాయి సాపర్లు రాజపుటానా పటాలములు, పంజాబీలు, గడ్వాలులోనున్న సిక్కులు, భీకరులైన ఘూర్కాలు ఇచటి భారతీయ సైన్యంలో కలరు.

శనివారం సాయంకాలం ఘూర్కా పటాలంలోని సుబేదారు లాలు బహదూరు తాపాగారికి విక్టోరియా క్రాసు బిరుదచిహ్నమును రాజుగారు స్వయంగా అతని చొక్కామీద తగిలించిరి. ఇతడు పొట్టివాడు. ఇతనిని రాజుగారు అభినందిస్తు చెప్పిన వాక్యాలను అతని పటాలపు అధిపతియైన లెఫ్టినెంటు కర్నలు తర్జుమాచేసి అతనికి చెప్పెను. ఆ బిరుదచిహ్నమును అతనికి తగిలించుచుండగా ఘూర్కా సైనికులందరు వుత్సాహభరితులై జయజయధ్వానములు చేసిరి

మాల్టానుంచి రాజుగారికి వీడ్కోలు

రాజుగారు మాల్టానుంచి బయలు దేరి తిరిగి వెడలిపోయినప్పుడు మాల్టా గవర్నరైన గోర్టు ప్రభువుగారు యీ క్రింది వీడ్కోలు సందేశమును పంపిరి.

మధ్యధరా సముద్రంలో మిత్రరాజ్యాల యుద్ధరంగంలో యీ మాల్టాదీవి అగ్రస్థానం వహించుచున్నది. ఇచట సేనలు అచంచల ధైర్యంతో పోరాడుచున్నవి. మీరాకవల్ల మీరు మమ్ములను గౌరవించినవారైనారు. మీ ప్రయాణం నిర్విఘ్నంగా సాగవలెనని కోరుచున్నాము."

అందుకు రాజుగారు తిరిగి యీ క్రిందిరీతిగా సందేశమును పంపిరి.

ఉత్తరాఫ్రికానుంచి చాలా పట్టుదలతో సతూహలంతో మాల్టాకు రావలెనని వచ్చితిని. శత్రువు మాల్టాను ఎంత క్రూరంగా బాధించుచున్నప్పటికీ మీరు అచంచల ధైర్యంతో నిలువబడుచున్నారు. మమ్ముందు ఎనకందరికీ శుభదినములు రాగలవని నమ్ముచున్నాను.



No. 148

రుగ్మతయందును, రోగానంతరమును హార్లిక్సును సిఫారసుచేయుటకు అయిదు కారణములు

రోగులకును, రోగానంతరము స్వస్థపడుచున్నవారికిని, ఆకలి కలుగజేయుచు రుద్యముగా నుండు సరియైన ఆహారమును కొరకునట్లుజేయుట పెద్దసమస్య. అట్టిసమయమున మీరు మిల్కులో హార్లిక్సు నుపయోగింపవచ్చును. హార్లిక్సునకు చాల ప్రమోదములు కలవు.

మొదటిది: చాల సున్నితమైనవారు కూడ హార్లిక్సును తేలికగా జీర్ణించుకొనగలరు. జఠరశూలకు, ప్రధమాంత్రమున కురుపులకు హార్లిక్సును తీసికొనవలసినదని డాక్టర్లు సలహా నిచ్చెదరు.

రెండవది: హార్లిక్సులోనున్న లాక్టోజ్ మాల్ట్ చక్కెరలు శీఘ్రముగా రక్తములోనికి ప్రవేశించి శక్తిని కలుగజేయును.

మూడవది: హార్లిక్సునందు ఉపయోగకరమైన, రోగానంతరము టిన్యూలను బలపరచు కార్బోహైడ్రేట్సును, ప్రొటీన్సును కలవు.

నాల్గవది: హార్లిక్సు తయారుచేయుట చాల సుకరము; పాలుగాని, చక్కెరగాని అవసరములేదు. సహజమైన చక్కెరయు, హెచ్చు మోతాదుతో గూడిన పాలును హార్లిక్సునం దిమిడియున్నవి.

అయిదవది: హార్లిక్సు రోగికి ఆకలిని పుట్టించును. ఖరీదు తక్కువ.

HORLICKS
హార్లిక్స్ అతి శీఘ్రముగా కోలుకొనచేయును.

No. H 4143.

నాణ్యమునకు సాటిలేని
దీర్ఘ కాలము మన్నగలనాణ్యతైనబట్టలు
అరవింద్
చీరెలు, ధోవతులు, షర్టింగులు, ట్విల్లులు, త్రేవు, పాప్లిన్లు, నెయిన్‌సూక్సు, లాన్సు, మల్లులు, డోరియాలు, వాయల్సు మొదలైనవి.
వస్త్రములు.
ప్రతి అరవింద్ బట్టమీదను ఈ మార్కు చూడండి
అరవింద్ మిల్సు లిమిటెడ్, అహమ్మదాబాదు.
అన్ని చోట్ల దొరకును.
AV. 2

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగా వర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును వివరించి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు 17 కథల పుస్తకములు ఇందుకు పేరుపడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

★ జీవిత భీమాకు ★
బాంబే మ్యూచుయల్
లైఫ్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్.
బాంబే మ్యూచుయల్ బిల్డింగు, హార్నబీ రోడ్, బొంబాయి
ఇండియాలో పురాతన భీమా సంస్థ
చీఫ్ ఏజంట్లు: ఎస్. వి. రామస్వామి అండ్ బ్రదర్సు, బాంబే మ్యూచుయల్ లైఫ్ అస్యూరెన్సు సొసైటీ లిమిటెడ్., శేలం.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.